**రిపోర్టర్లు కావలెను**

**కందనవోలు జాతీయ తెలుగు దినపత్రిక**

సంచలన వార్తా కథనాలతో ముందుకు దూసుకుపోతున్న కందనవోలు జాతీయ తెలుగు దినపత్రిక నందు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలో బ్యూరో ఇన్‌చార్జిలు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ, మండల కేంద్రాలలో వార్తలను సేకరించుటకు మరియు ప్రకటనలను సేకరించుటకు రిపోర్టర్లు కావలెను. ఆసక్తి గల వారు క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు.

**Cell: 9866584957**




వాయిస్

# కందనవోలు

VOICE KANDANAVOLU NATIONAL TELUGU DAILY

జాతీయ తెలుగు దినపత్రిక


ANDHRA RRADESH : KURNOOL NANDYALA, ANANTHAPURAM, SATHYA SAI, YSR KADAPA, ANNAMAYYA CHITTOOR, "TI.RUPATHI "GUNTUR "PALANADU "AMARAVATHI "KRISHNA "NTR DISTRICT Eluru, "VISHAKAPATNAM "ASR MANYAM DISTRICT "ANAKAPALLI DISTRICT TELANGANA : MAHABOOB NAGAR, JOGULAMBA GADWALL DISTRICT, HYDERABAD RANGAREDDY DISTRICT

ప్రచురణ : కర్నూలు, బుధవారం 05-08-2026 సంపుటి : 08 సంచిక :36 పేజీలు : 8 వెల : రూ 4-00


## ఇజ్రాయెల్‌కున్న గొప్ప స్నేహితుల్లో మోదీ ఒకరు: బెంజమిన్ నెతన్యాహు



భారత్‌తో ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేయడానికి ఇజ్రాయెల్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆ దేశ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు అన్నారు. తనకున్న అత్యంత సన్నిహిత మిత్రుల్లో భారత ప్రధాని నరేంద్ర మోదీ ఒకరు అని, భారత్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యానికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు ప్రపంచ వేదికపై ఇజ్రాయెల్‌కు బలమైన మద్దతు అందిస్తున్న దేశాల్లో భారత్ కీలకమైనదని నెతన్యాహు చెప్పారు. ఇజ్రాయెల్ ఒంటరిగా ఉందనే ప్రచారం వాస్తవం కాదని నెతన్యాహు స్పష్టం చేశారు. భారత్‌తో పాటు పలు దేశాలతో ఇజ్రాయెల్ దౌత్య, ఆర్థిక, సాంకేతిక, భద్రతా రంగాల్లో సహకారం పెరుగుతోందని చెప్పారు. ఇక, భారత్‌లో ఇజ్రాయెల్‌కు లభిస్తున్న ఆదరణ ఎంతో విలువైనదని ఆయన అన్నారుభారత్–ఇజ్రాయెల్ మధ్య రక్షణ, వ్యవసాయం, సాంకేతికత, సైబర్ భద్రత, ఆవిష్కరణలు వంటి అనేక రంగాల్లో ఇప్పటికే బలమైన భాగస్వామ్యం కొనసాగుతోంది ఇటీవలి కాలంలో ఇరు దేశాల నాయకుల మధ్య సన్నిహిత సంబంధాలు మరింత బలపడటంతో వ్యూహాత్మక సహకారం కూడా వేగంగా విస్తరిస్తోంది. ఈ ఏడాది ఫిబ్రవరిలో ప్రధాని మోదీ, ఇజ్రాయెల్ పర్యటనకు వెళ్లి పలు కీలక ఒప్పందాలు చేసుకున్న సంగతి తెలిసిందే.

## 'జగన్‌ను కలిసేందుకు అవకాశం ఇవ్వండి'..

### తాడేపల్లిలో బోరుగడ్డ అనిల్ నిరసన



తాడేపల్లి, ఆగస్టు 4: వైసీపీపై బోరుగడ్డ అనిల్ రివర్స్ అటాక్ మొదలుపెట్టారు. ఈరోజు(మంగళవారం) తాడేపల్లిలోని మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నివాసం ముందు బోరుగడ్డ నిరసనకు దిగారు. భార్యతో కలిసి ఆందోళనకు దిగిన ఆయన.. జగన్‌ను కలిసేందుకు అవకాశం ఇవ్వాలన్నారు. వైసీపీ ఆఫీసుకు రావొద్దంటూ సజ్జల రామకృష్ణారెడ్డి చెప్పడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 'నేనెవరో తెలియదని సజ్జల అనడం విచిత్రంగా ఉంది. నాకు, నా కుటుంబానికి సజ్జల బహిరంగ క్షమాపణ చెప్పాలి' అంటూ డిమాండ్ చేశారు.'నన్ను రౌడీషీటర్ అన్న కారుమూరి వెంకట్ రెడ్డిని పార్టీ నుంచి బర్తరఫ్ చేయాలి.బొడ్డు శ్రీహరిఅనేవాడుకుట్రదారుడు. 10 సంవత్సరాలు పార్టీ కోసం కష్టపడ్డా. 9 నెలలు జైల్లో ఉన్న. నా పైన 22 కేసులు ఉన్నాయి. నేను పార్టీ కోసం ప్రాణ త్యాగానికైనా సిద్ధం. నా అకౌంట్స్ ఫ్రీజ్ చేశారు. నా సాఫ్టవేర్ కంపెనీలు మూతబడ్డాయ్. నాకు అవమానం జరిగింది. జగన్ పీఏకు ఫోన్ చేసినా ఎటువంటి స్పందన లేదు. నా పార్టీ వాళ్లే నన్ను రౌడీషీటర్ అని అంటూ ఉంటే నా కుటుంబ సభ్యులు, నా చెల్లెలు మానసికంగా చాలా బాధపడుతున్నారు' అంటూ బోరుగడ్డ అనిల్ ఆవేదన వ్యక్తం చేశారు

## జల్ జీవన్ పనుల్లో వేగం పెంచాలి: పవన్ కల్యాణ్



అమరావతి, ఆగస్టు 4 : ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టుల పురోగతిపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రాష్ట్ర సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. నీటి ఎద్దడి తీవ్రంగా ఉన్న ప్రాంతాల్లో జల్ జీవన్ పనుల్లో మరింతగా వేగం పెంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తీర ప్రాంతాల తాగునీటికి జల్ జీవన్‌తో భద్రత కల్పించాలని వెల్లడించారు. లక్ష్యం దిశగా అమరజీవి జలధార మెగా వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుల పనులు వచ్చాయని తెలిపారు. రెండు ప్రాజెక్టుల కింద రూ.270 కోట్ల విలువైన పనులు పురోగతిలో ఉన్నాయని అన్నారు. ఆయా నిర్మాణాల పనులను వేగవంతం చేశామని పవన్ కల్యాణ్ చెప్పుకొచ్చారు. 400 కిలోమీటర్లకు పైగా పైప్‌లైన్ నిర్మాణం పూర్తి చేశామని వివరించారు. నాణ్యత ప్రమాణాలను స్వయంగా తాను పరిశీలిస్తానని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

# రెండు రాష్ట్రాలనూ నేనే అభివృద్ధి చేశా.






## అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టు.. ఆ ల్యాండ్స్‌ను మానిటైజ్ చేస్తాం: సీఎం చంద్రబాబు

అమరావతి, ఆగస్టు 4 : అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టు అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. అమరావతి ల్యాండ్స్ అన్ని మానిటైజ్ చేస్తామని స్పష్టం చేశారు. ఏపీ ఆర్థిక పరిస్థితిపై సీఎం శ్వేతపత్రం విడుదల చేశారు. అనంతరం ముఖ్యమంత్రి ప్రసంగించారు. అమరావతిలో వివిధ రంగాల్లో పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టడానికి వస్తున్నారని పేర్కొన్నారు. క్వాంటం వ్యాలీ గత డిసెంబర్‌లో ప్రారంభించామని వెల్లడించారు. 2028లో అమరావతి ఫేజ్ -1 స్టార్ట్ చేస్తామని చెప్పుకొచ్చారు. పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు ఏపీకి లైఫ్ లైన్ అని ఉద్ఘాటించారు. హెచ్‌ఆర్ వ్యయం నేటికి 98 శాతం అయ్యిందని వివరించారు. వివిధ రాష్ట్రాల్లోని గణాంకాల గురించి అధికారులకు సీఎం వివరించారు. అమరావతి ఎకనామిక్ రీజియన్‌లో రూ.8 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని అంచనా వేస్తున్నామని తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాలను తాను అభివృద్ధి చేశానని పేర్కొన్నారు.

**సూర్యలంక టూరిజం ప్రాంతంగా మారుతుంది..:** సూర్యలంక గోవాకంటే మంచి టూరిజం ప్రాంతంగా మారుతుందని సీఎం చంద్రబాబు వివరించారు. ఉత్తరాంధ్ర కలలకు రెక్కలు వచ్చినట్టే రాయలసీమ రాయల్‌గా తయారవుతుందని ఆకాంక్షించారు. ఇండియా ఎమర్జింగ్ నాలెడ్జ్ , సిమెంట్, స్టీల్, స్పెస్ సిటీ, డ్రోన్ ల వంటి వాటిపై దృష్టిపెట్టామని వెల్లడించారు. స్వర్ణగిరి అశోకాకు 4వ రాజధానిగా పనిచేసిందని తెలిపారు. ఇప్పుడు జొన్నగిరిని స్వర్ణగిరిగా మార్చామని తెలిపారు. గ్లోబర్ హర్టీ కల్చర్ హబ్‌కు త్వరలోనే ప్రారంభిస్తామని చెప్పుకొచ్చారు. దీనికోసం ప్రభుత్వ - ప్రైవేటు సపోర్టుతో లక్ష కోట్లకోసం ప్లాన్ చేస్తున్నామని పేర్కొన్నారు. మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ కాకుండా.. ఏపీ వన్ అనే యాప్‌ను కూడా సిద్ధం చేస్తున్నామని స్పష్టం చేశారు. ఈరోజు రాష్ట్రంలో నీటి శాతాన్ని మానిటర్ చేస్తున్నామని చెప్పుకొచ్చారు.

**పీపీపీ ఒక రియాలిటీ..:** హైదరాబాద్, చిత్తూరు, చెన్నై కనెక్టింగ్ సాధ్యం అవుతుందని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు.పీపీపీ ఒకరియాలిటీఅని తెలిపారు. 390 ప్రాజెక్టులను పీపీపీ కింద రన్ చేస్తున్నామని వెల్లడించారు. ఇక్కడ పీపీపీ వద్దంటారని... భోగాపురం మాత్రం తమది అంటారని అన్నారు. భోగాపురం పీపీపీలో నిర్మించలేదా చెప్పాలన్నారు. స్వయం బ్రాండ్ ద్వారా 60 అవుట్ సోర్సింగ్ ఏజెన్సీల ద్వారా ముందుకు తీసుకెళ్తున్నామని వెల్లడించారు. ఏపీలో ఎస్‌హెచ్‌జీ డిజిటలైజేషన్ పూర్తి అయిపోయిందని తెలిపారు. భారత దేశానికి అనేక సమస్యలు ఉన్నాయన్నారు. జేగురుపాడు ప్రాజెక్టు లీజు పూర్తవడంతో ప్రభుత్వానికి తిరిగి ఇచ్చేశారని తెలిపారు. నెల్లూరు, తిరుపతి గోల్డెన్ క్వార్డ్రలేటర్ విధానంలో పీపీపీ మోడ్‌లో అభివృద్ధి చేశామని వెల్లడించారు.

**పీ3 దేశానికి సంపద తెచ్చింది..:** పీ3 దేశానికి సంపద తెచ్చిందని.. ఇప్పుడు తాము పీ4 అమలు చేస్తున్నామని సీఎం చంద్రబాబు వివరించారు. పీ4కింద 2లక్షల 40వేల మందికి.. పీ4కింద హ్యాండ్ హోల్డింగ్ ఇస్తున్నామని చెప్పుకొచ్చారు. ఇది గేమ్ చేంజర్ అవుతందని తెలిపారు. తద్వారా హెల్తీ, వెల్తీ, హ్యాంపీ ఏపీ సాకారం అవుతుందని ఉద్ఘాటించారు. వేల్ఫేర్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఇచ్చి వారికి ఎంపవర్‌మెంట్‌కు ఉపయోగిస్తున్నామని వివరించారు. వారి పిల్లలను ఉన్నత చదువులతో పాటు పోటీ పరీక్షలకు సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. బీసీలకు 118లక్షల బెనిఫిషరిస్‌కు న్యాయం చేశామని స్పష్టం చేశారు. లిక్కర్ షాపులు, గనుల కేటాయింపుల్లో ప్రాధాన్యం కల్పించామని చెప్పుకొచ్చారు. మైనార్టీల సంక్షేమానికి ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కార్పొరేషన్‌లు డీఫెక్ట్ అయ్యాయని పేర్కొన్నారు.

**వ్యవసాయం నుంచి 34శాతం ఆదాయం.. :** ఏపీకి 34శాతం ఆదాయం వ్యవసాయం నుంచి వస్తోందని.. లైవ్ స్టాక్, ఆక్వా నుంచి ఆదాయం వస్తుందని సీఎం చంద్రబాబు వెల్లడించారు. ప్యాడీ నుంచి వచ్చే ఆదాయం తక్కువ అని చెప్పుకొచ్చారు. అవసరమైన చోట ప్రకృతి సేద్యానికి వెళ్లాలని చెబుతున్నామని అన్నారు. 20 లక్షలు ఎకరాలు న్యాచురల్ ఫార్మింగ్ కింద మనం చేస్తున్నామని వివరించారు. దీనికి సంబందించి అవార్డు కూడా వచ్చిందని ప్రస్తావించారు. ప్రజాస్వామ్య దేశాల్లో ఎక్కడా సరైన నాయకత్వం లేదని.. కేవలం ఇండియాలోనే మాత్రమే ఉందని తెలిపారు. ఎల్‌నినో లాంటివి వచ్చినా సస్టెయిన్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**లీడర్ బావుంటేనే అభివృద్ధి.. :** లీడర్ షిప్ అనేది ప్రతి పార్టీలో అవసరమని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. లీడర్ బావుంటేనే అభివృద్ధి జరుగుతుందని.. బాగోపోతే విధ్వంసం జరగుతుందని తెలిపారు. ఈ రెండేళ్లలో తాను ఎంతో అభివృద్ధి చేశామని వెల్లడించారు. ఎన్నడూ లేనంతగా తాను కష్టపడుతున్నానని చెప్పుకొచ్చారు. వెంటిలేట ర్‌పై ఉండే ఆర్థిక వ్యవస్థను కేంద్రం సాయంతో బతికించుకోగలిగామని ఉద్ఘాటించారు. ప్రజలు 2024లోఇచ్చిన విజ్ డమ్ ఆంధ్రప్రదేశ్‌కు బ్రహ్మాస్త్రంగామారిందనితెలిపారు .ఏపీడిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్,ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఏపీ అభివృద్ధికిఅన్ని విధాలా సహకరించారని..ప్రజలుకూడారాష్ట్రాభివృద్ధికి సహకరించాలని కోరారు.

**ఉత్తరాంధ్రను అభివృద్ధి చేస్తున్నాం.. :** ఉత్తరాంధ్ర అభివృద్ధికాదని వైసీపీ హయాంలో వదిలేశారని.. కానీ అక్కడే అభివృద్ధి చేసి చూపిస్తున్నామని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. కొందరు డేటాసెంటర్ గురించి తెలియకుండా మాట్లడుతున్నారని అన్నారు. టెలిఫోన్ టవర్స్‌ను క్యాన్సర్ వస్తుందని చెప్పారన్నారు. విదేశాల్లో సాంకేతికతకు ఆయువుపట్టు లాంటి వ్యాలీలు వస్తుంటే ఎందుకు ఇండియాలో రాకూడదని ప్రశ్నించారు. వేల్పేర్ ఇవ్వాలనే వారు అభివృద్ధి గురించి పట్టించుకోవాలని.. ప్రజలు కూడా ఈ విషయాన్ని ఆలోచించాలని సూచించారు. అభివృద్ధి కోసం ప్రజల భాగస్వామ్యం ఏంటో కూడా ఆలోచించాలని అన్నారు. ప్రతిసంవత్సరం ఇలా ప్రజల ముందు ఉంచుతానని అన్నారు.... దీనిపై చర్చ జరగాలని తెలిపారు. ప్రతి ప్రాజెక్టు ఎప్పటికి పూర్తి అవుతుందనేది టైం లైన్ పెట్టి చెపుతామని స్పష్టం చేశారు. విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్‌లో 49 ప్రాజెక్టుల్లో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడి పెడతే 24 లక్షల ఉద్యోగాలు వస్తాయని చెప్పుకొచ్చారు. ఇండియాలో అత్యంత ఫాస్టెస్ట్ గ్రోయింగ్ సిటీ విశాఖపట్నమని వివరించారు.

గొడ్డలి పార్టీకి నేరాలు చేయడం అలవాటైంది.. : వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై పరోక్షంగా సీఎం చంద్రబాబు సెటైర్లు వేశారు. ఏపీలో కొంతమంది రాజకీయ నాయకులు పీపీపీ మోడ్‌లో ప్రాజెక్టులు వద్దని చెబుతున్నారని అన్నారు. కానీ ఇదే నేతలు భోగాపురం ఎయిర్‌పోర్ట్ తామే చేశామని చెబుతారని విమర్శించారు. భోగాపురం విమానాశ్రయం మరి పీపీపీ మోడ్‌లోనే కదా నిర్మించిందని ప్రశ్నించారు. ఖీఉూ ద్వారా సీసీటీవీల నుంచి అన్నింటిని మానిటర్ చేస్తున్నామని తెలిపారు. గొడ్డలి పార్టీకి నేరాలు చేయడం అలవాటైందని సెటైర్లు గుప్పించారు.

ఆర్టీజీఎస్‌ను సర్వనాశనం చేశారు.. : సీసీటీవీ ఫుటేజ్ సమీపంలో నేరాలు చేసి గొడ్డలి పార్టీ నేతలు దొరికి పోతున్నారని సీఎం చంద్రబాబు ఎద్దేవా చేశారు. 2019 నుంచి 2024 వరకు చివరకు ఆర్టీజీఎస్‌ను కూడా సర్వనాశనం చేశారని ధ్వజమెత్తారు. వ్యవస్థలు అన్నింటిని సర్వనాశనం చేశారని ఆగ్రహించారు. ఆవటతిఇతిబి ఫైనాన్స్‌ను కూడా 2026 వరకు వాడాల్సిన మొత్తాన్ని 2024కి వైసీపీ హయాంలో వాడారని మండిపడ్డారు. వైసీపీ హయాంలో డెఫిసిట్ ఫైనాన్స్‌ను ముందుగానే వాడేశారని తెలిపారు. ఏజెన్సీలో శాటిలైట్, తర్వాత డ్రోన్ , ఆ తర్వాత మనుషులను పంపారని ప్రస్తావించారు. గొడ్డల పార్టీ నేతల నేరాలు అడ్డుకుంటున్నామని.. ఇప్పుడు వారు విలవిల లాడిపోతున్నారని విమర్శించారు. లక్ష కోట్లు రూపాయలు రైల్వే, రోడ్లు విషయంలో ఖర్చు చేస్తున్నారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# వైఎస్ జగన్ హయాంలో డెయిరీ రంగం కుదేలు..

## లోక్‌సభ వేదికగా కేంద్రం గణాంకాలు వెల్లడి..



న్యూఢిల్లీ: వైస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో ఆంధ్రప్రదేశ్ పాడిపరిశ్రమ రంగం కుదేలైనట్లు పార్లమెంట్ వేదికగా కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. లోక్‌సభ ప్రశ్నోత్తరాల సందర్భంగా కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, పాడి పరిశ్రమ మంత్రిత్వ శాఖ విడుదల చేసిన గణాంకాలు ఏపీలో డెయిరీ రంగం పడిపోయిన తీరును స్పష్టం చేశాయి. వైసీపీ హయాంలో పాల ఉత్పత్తి తగ్గడం, తలసరి పాల లభ్యత క్షీణించడం వంటి అంశాలు ఆందోళన కలిగించే విధంగా ఉన్నాయని వివరించింది.ఏపీలో గత ప్రభుత్వ హయాంలో పాల ఉత్పత్తి 15.45 మిలియన్ టన్నుల నుంచి 13.95 మిలియన్ టన్నులకు పడిపోయిందని కేంద్రం తెలిపింది. ఒకే సంవత్సరంలో దాదాపు 10 శాతం మేర పాల ఉత్పత్తి తగ్గినట్లు వెల్లడించింది. అదే సమయంలో రోజువారీ తలసరి పాల లభ్యతా 799 గ్రాముల నుంచి 716 గ్రాములకు తగ్గిపోయినట్లు పేర్కొంది. ఈ గణాంకాలు జగన్ హయాంలో పాడిపరిశ్రమ ఎదుర్కొన్న సంక్షోభానికి అద్దంపడుతున్నాయి. ఇదే సమయంలో ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత డెయిరీ రంగానికి కేంద్రం భారీ స్థాయిలో ప్రోత్సా హం అందిస్తున్నట్లు లోక్‌సభలో వెల్లడైంది. ముఖ్యంగా నేషనల్ ప్రోగ్రామ్ ఫర్ డెయిరీ డెవలప్‌మెంట్ (ఔఖఆఆ పథకం కింద ఆంధ్రప్రదేశ్‌కు రూ.115.65 కోట్లను మంజూరు చేసినట్లు కేంద్రం తెలిపింది. గతంలో ఇదే పథకం కింద కేవలం రూ.6 కోట్లే కేటాయించగా.. ప్రస్తుతం ఆ మొత్తాన్ని దాదాపు 19 రెట్లు పెంచడం గమనార్హం.అంతేకాకుండా పశుసంవర్ధక మౌలిక వసతుల అభివృద్ధి నిది కింద కూడా ఏపీకి కేటాయింపులు పెరిగాయి. ఈ పథకం ద్వారా రూ.6.57 కోట్ల నిధులను అందించినట్లు కేంద్రం వెల్లడించింది. మరోవైపు పశువుల్లో వ్యాధుల నివారణ, ఉచిత టీకాల కార్యక్రమాల అమలు కోసం రూ.75.96 కోట్లను విడుదల చేసినట్లు తెలిపింది. రాష్ట్రంలో డెయిరీ రంగాన్ని తిరిగి గాడిలో పెట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో చర్యలు చేపడుతున్నాయని పేర్కొంది. రైతుల ఆదాయం పెంచడంతో పాటు పాల ఉత్పత్తినీ గణనీయంగా పెంచే లక్ష్యంతో పలు కార్యక్రమాలు అమలులో ఉన్నాయని కేంద్రం స్పష్టం చేసింది.

## అభివృద్ధి, సంక్షేమమే అజెండాగా కూటమి ప్రభుత్వ పాలన ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ..



కందనవోలు,చిత్తూరు,గుడిపాల ,:-రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమమే అజెండాగా పాలన సాగిస్తోందని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. మంగళవారం గుడిపాల మండలం శ్రీరంగంపల్లి గ్రామపంచాయతీ దిగువ కొండాపురం గ్రామంలో "రెండేళ్ల ప్రభుత్వ పాలన ఇంటింటి ప్రచారం" కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల కరపత్రాలను పంపిణీ చేశారు. గ్రామస్థులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మంచి పాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో తెదేపా పరిశీలకులు కుమారి, మండల పార్టీ అధ్యక్షుడు సుబ్బానాయుడు, మాజీ జెడ్పిటిసి అధ్యక్షులు బాలాజీ నాయుడు ఉపాధ్యక్షుడు ధన సింగ్, ప్రధాన కార్యదర్శి బాలసుబ్రమణ్యం యాదవ్, ఎంపీపీ గోళ్ల హరి, బోడెబ్బ నాయుడు కూటమి నాయకులు బిజెపి చిట్టిబాబు, సీకే లావణ్య, సింగల్ విండో అధ్యక్షులు ప్రతాప్ నాయుడు, రూప్ కుమార్, లీలావతి, స్థానిక గ్రామ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ రాజముద్రతో రైతుల పాస్ పుస్తకాలు..



కందనవోలు,చిత్తూరు :- రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం రైతుల భూములకు సంబంధించి పట్టా పాస్ పుస్తకాలను ప్రభుత్వ రాజముద్రతో అందిస్తోందని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. మంగళవారం గుడిపాల మండలం దిగువ కొండాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రైతులకు పట్టా పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత పాలకులు రైతుల భూమికి సంబంధించిన పట్టా పాస్ పుస్తకాలపైనా వారి ఫోటోలు పెట్టుకున్నారని.. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ రాజ్యముద్రతో పాస్ పుస్తకాలు అందిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి పాలనలో రైతులకు అన్ని విధాలుగా మద్దతుగా నిలుస్తున్నారని చెప్పారు. ఈ సందర్భంగా భూ సమస్యలను పారదర్శకంగా, వేగంగా పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో శిరీష, ఎంపీపీ గోళ్ల హరి, మండల పార్టీ అధ్యక్షుడు సుబ్బానాయుడు, చిత్తూరు నియోజకవర్గ పరిశీలకులు కుమారి, కూటమి నాయకులు సీకే లావణ్య, ధనసింగ్, బాలసుబ్రహ్మణ్యం యాదవ్, ప్రతాప్ నాయుడు, బాలాజీ నాయుడు, రూప్ కుమార్, లీలావతి, పీటర్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## మత్తుతో జీవితాలు నాశనం.. ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్..



కందనవోలు,చిత్తూరు :- మత్తు పదార్థాల వినియోగంతో జీవితాలు నాశనం అవుతాయని, సమాజానికి మంచిది కాదని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో రాజయోగిని దాది ప్రకాశమణి గారి పావన స్మృతి పురస్కరించుకొని చిత్తూరు సాంబయ్య కండిగలోని ఓం శాంతి యోగ భవన్ లో జరిగిన "నశా ముక్త భారత్ అభియాన్, మిషన్ స్పందన్" కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నేటి యువత, ప్రజలు శాంతియుత జీవనం పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. యోగ, ధ్యానం వంటి అలవాట్లను జీవనంలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా ఈ ధ్యానం చేశారు. పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు సీకే లావణ్య, చిట్టిబాబు, గోపాలకృష్ణ, జి సురేష్, కిరణ్ కుమార్, బ్రహ్మకుమారిస్ వసుధ, వీణ ప్రతినిధులు పాల్గొన్నారు..

## టీటీడీలో వస్త్రాల ఈ-వేలం.

తిరుమల ఆగస్టు.4 కందనవోలు తిరుమల శ్రీవారి ఆలయంతో పాటు టీటీడీ అనుబంధ ఆలయాల్లో భక్తులు కానుకగా సమర్పించిన వస్త్రాలను ఆగస్టు 17 నుంచి 19 వరకు ఈ-వేలం ద్వారా వేలం వేయనున్నారు.ఈ వేలంలో 177 లాట్లలో కొత్తవి, ఉపయోగించినవి, పాక్షికంగా దెబ్బతిన్న వస్త్రాలు అందుబాటులో ఉంటాయి. టర్కీ టవళ్లు, ఆర్డినరీ టవళ్లు, లుంగీలు, శాలువాలు, బెడ్‌షీట్లు, దిండుకవర్లు, న్యాప్‌కిన్లు, హ్యాండ్‌కర్చీఫ్‌లు, పిల్లో కవర్లు, బ్లౌజ్‌పీస్‌లు, దుపట్టాలు, పరదాలు, హుండీ గలీబులు, ఈర్వాడాలు తదితర వస్త్రాలను ఈ-వేలంలో విక్రయిస్తారు. వివరాలకు తిరుపతిలోని టీటీడీ మార్కెటింగ్ కార్యాలయం (వేలములు) 0877-2264429ను సంప్రదించవచ్చు. అలాగే www.konugolu.ap.gov.in, www.tirumala.org వెబ్‌సైట్లలో వివరాలు తెలుసుకోవచ్చును.

# తిరుపతి ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం



తిరుపతి ఆగస్టు 4 కందనవోలు తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణతో పాటు ట్రాఫిక్ నిబంధనలపై ప్రజల్లో, ముఖ్యంగా విద్యార్థుల్లో అవగాహనను పెంపొందించేందుకు జిల్లా వ్యాప్తంగా ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాలను పోలీసు శాఖ నిరంతరం నిర్వహిస్తోంది.ఈ కార్యక్రమాల్లో భాగంగా తిరుపతి నగరంలోని ఎం.ఆర్. పల్లి మోడల్ ప్రైమరీ స్కూల్లో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రహదారి భద్రతకు సంబంధించిన మౌలిక నియమాలను సులభంగా అర్థమయ్యే విధంగా వివరించి, చిన్నప్పటి నుంచే ట్రాఫిక్ క్రమశిక్షణ అలవర్చుకోవాల్సిన అవసరాన్ని తెలియజేశారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా నాణ్యమైన హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ సిగ్నల్స్‌ను కచ్చితంగా పాటించాలని, రహదారిని దాటే సమయంలో జీబ్రా క్రాసింగ్‌ను మాత్రమే వినియోగించాలని సూచించారు. అలాగే వాహనాల వేగ నియంత్రణ, అప్రమత్తమైన డ్రైవింగ్, రోడ్డు భద్రతా నియమాల పాటన ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని వివరించారు.ఈ కార్యక్రమాన్ని తిరుపతి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సంజీవ్‌కుమార్ నిర్వహించి విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడారు. ట్రాఫిక్ నియమాలను ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాటించడం ద్వారా తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా రక్షించవచ్చని తెలిపారు.ప్రజల ప్రాణ రక్షణే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని, రోడ్డు భద్రత విషయంలో ప్రతి పౌరుడు బాధ్యతతో వ్యవహరించి ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని తిరుపతి జిల్లా ఎస్పీ సూచనలు చేశారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

### ..ఇంఛార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ శర్మ



కందనవోలు మదనపల్లెజిల్లాలో గ్రామీణ రహదారులు జాతీయ, రాష్ట్ర రహదారులకు అనుసంధానమయ్యే ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలని ఇంఛార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం మదనపల్లె కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన జిల్లా రహదారి భద్రత కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జాతీయ, రాష్ట్ర రహదారులకు అనుసంధానమయ్యే ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు, హెచ్చరిక బోర్డులు, వీధి దీపాలు వంటి భద్రతా ఏర్పాట్లను తక్షణమే పూర్తి చేయాలని సూచించారు.జిల్లాలో మొత్తం 236 అవసరమైన ప్రాంతాలను గుర్తించగా, ఇప్పటికే 108 చోట్ల స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసినట్లు, మిగిలిన 128 ప్రాంతాల్లో కూడా యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.జిల్లాలో గుర్తించిన 18 బ్లాక్‌స్పాట్‌లలో 11 ప్రాంతాల్లో భద్రతా చర్యలు పూర్తయ్యాయని, మిగిలిన ప్రాంతాల్లో వేగ నిరోధకాలు, హెచ్చరిక బోర్డులు, లైటింగ్ ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన చోట్ల స్పీడ్ డిటెక్టెడ్ కెమెరాలు ఏర్పాటు చేయాలని పోలీసు శాఖకు సూచించారు.అనధికారికంగా సైలెన్సర్లు మార్పులు చేసి అధిక శబ్దంతో వాహనాలు నడిపే వారిపై పోలీసు, రవాణా శాఖలు సంయుక్తంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హిట్ అండ్ రన్ కేసుల్లో పెండింగ్ పరిహారాలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. జాతీయ రహదారి సమీపంలో మదనపల్లె వద్ద ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు కోసం ప్రతిపాదనలు సమర్పించాలని డీఎంహెచ్‌వోకు ఆదేశించారు.టమోటా మార్కెట్ వద్ద ట్రాఫిక్ రద్దీ తగ్గించేందుకు ప్రత్యామ్నాయ మార్గాలు, ప్రభుత్వ మరియు ప్రైవేటు స్థలాల వినియోగంపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మున్సిపల్, రెవెన్యూ, ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో నిర్ణీత గడువులో పనులు పూర్తి చేసి ప్రజల ప్రాణ రక్షణకు కట్టుబడి పనిచేయాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రోడ్డు భద్రతకు సంబంధించి పోలీసు శాఖ చేపడుతున్న చర్యలను వివరించారు.ఈ ఏడాది జనవరి నుంచి మే వరకు గత ఏడాదితో పోలిస్తే రోడ్డు ప్రమాదాలు సుమారు 20 శాతం తగ్గినప్పటికీ, జూన్, జూలై నెలల్లో ప్రమాదాల సంఖ్య పెరిగిందని తెలిపారు. ముఖ్యంగా అతివేగం, ఓవర్‌టేకింగ్, భారీ వాహనాల రద్దీ, ట్రాక్టర్లపై రిఫ్లెక్టివ్ టేపులు, హెచ్చరిక లైట్లు లేకపోవడం వంటి కారణాలతో ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని చెప్పారు.జాతీయ, రాష్ట్ర రహదారులపై తిరిగే ట్రాక్టర్లకు తప్పనిసరిగా రిఫ్లెక్టివ్ టేపులు, లైట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. బ్లాక్‌స్పాట్‌ల వద్ద ఇంజినీరింగ్ పరమైన శాశ్వత పరిష్కారాలు చేపట్టడంతో పాటు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించేలా ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని పేర్కొన్నారు.సాయంత్రం 3 గంటల నుంచి రాత్రి 9 గంటల మధ్య ప్రమాదాలు అధికంగా నమోదవుతున్న నేపథ్యంలో ఆ సమయంలో ప్రత్యేక ట్రాఫిక్ అమలు చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామాలు, నివాస ప్రాంతాల్లో వీధి దీపాలు ఏర్పాటు చేయడం, రహదారులపై తిరిగే పశువులను నియంత్రించడం, ప్రధాన కూడళ్ల వద్ద ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించే ఆక్రమణలను తొలగించడం వంటి చర్యలు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.రోడ్డు ప్రమాద బాధితులకు ఎటువంటి ఆలస్యం లేకుండా అత్యవసర వైద్యం



అందించాలని, ఎఫ్ఐఆర్ నమోదు కోసం చికిత్స ఆలస్యం చేయరాదని స్పష్టం చేశారు. ప్రమాద బాధితులను ఆసుపత్రులకు తరలించే గుడ్ సమారిటన్‌లకు ఎలాంటి ఇబ్బందులు కలిగించరాదని, ప్రభుత్వ మార్గదర్శకాలను అన్ని ఆసుపత్రులు, పోలీసు అధికారులు తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు.జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణలో ప్రతి శాఖ సమన్వయంతో పనిచేస్తే ప్రమాదాలు, మరణాల సంఖ్యను గణనీయంగా తగ్గించవచ్చని ఇంఛార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ శర్మ, జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి పేర్కొన్నారు.ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ వెంకటాద్రి, జిల్లా రవాణా శాఖ అధికారి, ఆర్ అండ్ బి అధికారులు, జాతీయ రహదారుల అధికారులు, డీఎంహెచ్‌వో, మున్సిపల్ కమిషనర్లు, డీఎస్పీలు, ఎస్‌హెచ్‌వోలు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఉదయం 11 గంటలకే మూతపడిన రైతు సేవా కేంద్రం..

### రైతులకు సేవలు ఎక్కడ..అధికారులు మాటలకు, క్షేత్రస్థాయిలో కనిపించే వాస్తవాలకు పొంతన ఎక్కడ..

పులివెందుల కందనవోలు ఆగస్టు 4:వ్యవసాయమే జీవనాధారంగా ఉన్న రైతులకు ప్రభుత్వం అందుబాటులో ఉంచిన రైతు సేవా కేంద్రాలు నిజంగా సేవలు అందిస్తున్నాయా..? లేక రైతులను కార్యాలయాల చుట్టూ తిప్పుతున్నాయా..? అనే ప్రశ్నలు ఇప్పుడు పులివెందుల మండలంలో వినిపిస్తున్నాయి. పులివెందుల మండల పరిధిలోని నల్లపురెడ్డిపల్లి గ్రామంలోని రైతు సేవా కేంద్రం (ఆర్ఎస్‌కే) ఉదయం 11 గంటలకే తాళం వేసి ఉండటంతో, వివిధ పనుల కోసం వచ్చిన రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.




ఎరువులు, విత్తనాలు, పంటల నమోదు, ఈ-క్రాప్, ఇతర వ్యవసాయ సేవల కోసం వచ్చిన రైతులు కార్యాలయం ముందు వేచి చూసినా, సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో నిరాశతో వెనుదిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ ఘటనపై సంబంధిత అధికారిణిని వివరణ కోరగా, ఆర్ఎస్‌కేలో తాను ఒక్కరే విధులు నిర్వహిస్తున్నానని, రైతుల పొలాల్లో ఫీల్డ్ విజిట్‌లకు వెళ్లాల్సి వచ్చినప్పుడు కార్యాలయానికి తాళం వేయక తప్పడం లేదని తెలిపారు. అయితే రైతులు మాత్రం, ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేసి ఏర్పాటు చేసిన రైతు సేవా కేంద్రాలు పని వేళల్లోనే మూతపడితే వాటి వల్ల రైతులకు ప్రయోజనం ఏమిటి..? అని ప్రశ్నిస్తున్నారు. ఒకే ఉద్యోగితో కేంద్రాన్ని నడిపిస్తే రైతులకు సేవలు ఎలా అందుతాయని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ సీజన్ అత్యంత కీలకంగా ఉన్న సమయంలో రైతు సేవా కేంద్రం పని వేళల్లో అందుబాటులో లేకపోవడం వల్ల రైతులు విలువైన సమయాన్ని కోల్పోతున్నారని, దూర ప్రాంతాల నుంచి వచ్చే రైతులు ఖర్చు పెట్టి వచ్చి తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంటోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా వెంటనే అదనపు సిబ్బందిని నియమించాలని, పని వేళల్లో రైతు సేవా కేంద్రం తప్పనిసరిగా తెరిచి ఉండేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. రైతు సేవా కేంద్రాలు రైతులకు సేవ చేయడానికా... లేక తాళాలు వేసి ఉంచడానికా..? అనే ప్రశ్నకు అధికారులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని స్థానికులు అంటున్నారు.

## శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో ఆర్జిత సేవలు, ఇతర ప్రత్యేక దర్శనాలు రద్దు

తిరుమల ఆగస్టు 4 కందనవోలు సెప్టెంబర్ 15 నుండి 23 వ తేదివరకు తిరుమలలో శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్న నేపథ్యంలో ఈ 9 రోజుల పాటు ఆర్జిత సేవలైన అష్టదళ పాదపద్మారాధనసేవ, తిరుప్పావడ సేవ, కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, సహస్ర దీపాలంకరణ సేవలు టీటీడీ రద్దు చేసింది. వృద్ధులు, దివ్యాంగులు,చంటిపిల్లలతల్లిదండ్రులు,ఎన్ఆర్ఐ, దాతల దర్శనాలను కూడా రద్దు చేయడం జరిగింది. ఈ విషయాన్ని గమనించి టీటీడీకి సహకరించాల్సిందిగా భక్తులకు విజ్ఞప్తి చేయడమైనది.

## ఐటీఐ ప్రవేశానికి రెండో విడత దరఖాస్తులు స్వీకరణ చిత్తూరు జిల్లా కన్వీనర్ యం. రవీంద్ర రెడ్డి

కందనవోలు,చిత్తూరు : చిత్తూరు జిల్లా నందు గల అన్ని ప్రభుత్వ మరియు ప్రవేట్ (ఎఐ) లలో, రెండవ దఫా ప్రవేశము కొరకు గడువు తేది: 10.08.2026 వరకు పొడిగించడమైనది. కావున ఆసక్తి గల అబ్యర్థులు మీకు అందుబాటులో ఉన్న అన్ని ప్రభుత్వ మరియు ప్రవేట్ ఐ.టి.ఐ లకు iti.ap.gov.in, website,నందు 10.08.2026, సాయంత్రం5 గంటల వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశము కల్పించడం జరిగిందని చిత్తూరు జిల్లా కన్వీనర్ యం. రవీంద్ర రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.ఐటిఐ ప్రవేశానికి రెండో విడత దరఖాస్తుల స్వీకరణ జరుగుతున్నాయని, ఈ దరఖాస్తులను ఆన్లైన్లో ఆగస్టు 10వ తేదీ లోపు నమోదు చేసుకోవాలన్నారు. ఈ ఐటిఐ లో డ్రాఫ్స్ మాన్ సివిల్, ఎలక్ట్రిప్రియన్, ఫిట్టర్,మెషినిస్ట్, మెకానిక్ డీజిల్, కోర్సులలో చేరవచ్చును.కావున ఆసక్తి గల అబ్యర్థులు మీకుఅందుబాటులో ఉన్న అన్ని ప్రభుత్వ మరియు ప్రవేట్ ఐ.టి.ఐ లకు online లో iti.ap.gov.in, website నందు 10.08.2026, సాయంత్రం5 గంటల వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశము కల్పించియున్నారు.కావున దరఖాస్తు చేసుకొన్న అబ్యర్థులు సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ కొరకు మీరు చేరదలచిన ఐ.టి.ఐ,లలో తేది :11.08.2026,లోపల వెరిఫికేషన్ చేసుకోవలయును. ఇతర వివరములకు 6302634177, 9440738121, 9182590869 తెలియచేసిన సెల్ నెంబర్లను సంప్రదించ గలరు,adsmission -ap.gov.vos"" Web site: it.ap.gov.in"" counsellingDates: -12.08.2026 (Govt.ITIs)


## వెలిదండ్ల, ఇప్పట్ల పంప్ హౌస్‌లను పరిశీలించిన తుంగభద్ర : మారెడ్డి జోగిరెడ్డి లింగాల



కందనవోలు ఆగస్టు 4:లింగాల మండలంలోని వెలిదండ్ల, ఇప్పట్ల పంప్ హౌస్‌లను తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి లింగాల మండల అధ్యక్షుడు విశ్వనాథ రెడ్డి , పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్ , కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా మారెడ్డి జోగిరెడ్డి మాట్లాడుతూ,రైతులకు సాగునీరు సకాలంలో, ఎలాంటి అంతరాయం లేకుండా అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. పంప్ హౌస్‌ల పనితీరు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, అవసరమైన మరమ్మతులు, నిర్వహణ పనులు వెంటనే చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించినట్లు తెలిపారు. సాగునీటి విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రతి ఎకరాకు నీరు చేరేలా ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు.రైతుల ప్రయోజనాలే తమ ప్రభుత్వానికి అత్యంత ముఖ్యమని, సాగునీటి వ్యవస్థను మరింత బలోపేతం చేసి వ్యవసాయాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని మారెడ్డి జోగిరెడ్డి స్పష్టం చేశారు.

## కమలాపురం, ముద్దనూరు స్టేషన్లలో తిరుమల ఎక్స్‌ప్రెస్ నిలుపుదల పరిశీలన: ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి విజ్ఞప్తిపై రైల్వే శాఖ స్పష్టత

పులివెందుల కందనవోలు ఆగస్టు 4 :కమలాపురం, ముద్దనూరు రైల్వే స్టేషన్లలో తిరుమల ఎక్స్‌ప్రెస్ (ట్రైన్ నెం. 18521/18522) నిలుపుదల (హాల్టింగ్) ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ప్రస్తుతం రైల్వే హెడ్‌క్వార్టర్స్ పరిశీలనలో ఉందని గుంతకల్ డివిజనల్ రైల్వే మేనేజర్ (డిఆర్ఎం) చంద్రశేఖర్ గుప్తా స్పష్టం చేశారు. ఈ మేరకు కడప పార్లమెంట్ సభ్యులు వై.ఎస్. అవినాష్ రెడ్డికి రైల్వే శాఖ నుండి అధికారికంగా లేఖ అందింది.ప్రయాణికుల సౌకర్యార్థం కమలాపురం, ముద్దనూరు స్టేషన్లలో స్టాపేజ్ కల్పించాలంటూ ఎంపీ అవినాష్ రెడ్డి గతంలో రైల్వే అధికారులకు విజ్ఞప్తి చేశారు. ప్రజాప్రయోజనాలతో కూడిన ఈ ప్రతిపాదనను గుంతకల్ డివిజన్ స్థాయిలో అధికారులు ఇప్పటికే పరిశీలించి ఆమోదించారు. తదుపరి తుది నిర్ణయం కోసం ఈ ప్రతిపాదనను రైల్వే జోనల్ హెడ్‌క్వార్టర్స్‌కు పంపినట్లు డిఆర్ఎం లేఖలో పేర్కొన్నారు.రైల్వే బోర్డు నిబంధనలకు అనుగుణంగా, రాబోయే తదుపరి ప్రణాళికల్లో దీనిపై తగిన నిర్ణయం తీసుకుంటామని రైల్వే యంత్రాంగం వెల్లడించింది.



# ఘనంగా మండలి వెంకటకృష్ణారావు శత జయంతి వేడుకలు



కందనవోలు నరసరావుపేట ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, విద్యావేత్త, తెలుగు భాషా సంస్కృతి పరిరక్షకుడు, మాజీ విద్యాశాఖ మంత్రి మండలి వెంకటకృష్ణారావు శత జయంతి ఉత్సవాలు సందర్భంగా మంగళవారం ఘనంగా నివాళులు అర్పించారు. కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జరిగిన కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్ల, జిల్లా రెవిన్యూ అధికారి అద్దయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి రామరావు,. టూరిజం అధికారి నాయుదమ్మా ఘనంగా నివాళులు అర్పించారు. మండలి వెంకటకృష్ణారావు శత జయంతి ఉత్సవాలను రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర సాంస్కృతిక శాఖ నిర్ణయించింది

# చిన్నారుల చిరునవ్వుకు శ్రీదంత్ భరోసా

**- లక్ష మంది విద్యార్థుల దంత ఆరోగ్యానికి మరో ముందడుగు**

**- ఉచిత పరీక్షలు, వైద్య సేవలు అభినందనీయం**

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, శాసనసభ్యులు గద్దె రామ్మోహన్**



కందనవోలు ఎన్టీఆర్ చిన్నారుల నవ్వు నిండుగా.. దంత ఆరోగ్యం మెండుగా ఉండాలనే సంకల్పంతో పాఠశాల విద్యార్థులకు డా. శ్రీధర్ ఓరల్ హెల్త్ ఫౌండేషన్ అందిస్తున్న ఉచిత దంత ఆరోగ్యం, వైద్య సేవలు ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ అన్నారు. మంగళవారం నగరంలోని పటమట కొమ్మా సీతారామయ్య జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో డా. శ్రీధర్ హెల్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీదంత్ స్కూల్ డెంటల్ హెల్త్ కార్యక్రమాన్ని కలెక్టర్ లక్ష్మీశ, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ ప్రారంభించారు. ఇప్పటివరకు ఫౌండేషన్ ద్వారా 12 లక్షల మందికిపైగా పాఠశాల విద్యార్థులకు ఉచిత దంత పరీక్షలు నిర్వహించినట్లు డా. అరుమళ్ల శ్రీధర్‌రెడ్డి వివరించారు. ఇప్పుడు మరో ముందడుగుగా లక్ష మంది పిల్లల దంత ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా రూపొందించిన కార్యక్రమం గురించి ఇటీవల గౌరవ ముఖ్యమంత్రికి వివరించినట్లు తెలిపారు. కార్యక్రమం సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు దంత ఆరోగ్యం ఎంతో కీలకమని.. దంత సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన చికిత్స అందించడం వల్ల భవిష్యత్తులో తీవ్రమైన ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని పేర్కొన్నారు. విద్యార్థులకు ఉచితంగా దంత పరీక్షలు, అవసరమైన వైద్య సేవలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ఆరోగ్య ఆంధ్ర సాకారంలో డా. శ్రీధర్ ఓరల్ హెల్త్ ఫౌండేషన్ అందిస్తున్న భాగస్వామ్యం స్ఫూర్తిదాయకమన్నారు. ఆరోగ్యవంతమైన చిరునవ్వుతో పాటు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని కలెక్టర్ అన్నారు. శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ సామాజిక సేవా దృక్పథంతో చిన్నారుల ఆరోగ్య సంరక్షణకు డా. శ్రీధర్ ఓరల్ హెల్త్ ఫౌండేషన్ చేస్తున్న సేవలు ఆదర్శప్రాయమని కొనియాడారు. లక్ష మంది విద్యార్థుల దంత ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థి ఆరోగ్యవంతమైన దంతాలతో, అందమైన చిరునవ్వుతో ఎదగాలని ఆకాంక్షిస్తూ, తల్లిదండ్రులు కూడా పిల్లల దంత ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ సూచించారు. కార్యక్రమంలో డీఈవో ఎల్.చంద్రకళ, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# మన బడి-మన భవిష్యత్తు పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

**ఏ దశలోనూ జాప్యం లేకుండా పనులు పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ డీకే బాలాజి**



కందనవోలు మచిలీపట్నంమన బడి?మన భవిష్యత్తు కార్యక్రమం కింద ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన మరుగుదొడ్ల నిర్మాణం, తాగునీటి సౌకర్యాల కల్పన, మేజర్, మైనర్ మరమ్మతు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో విద్యాశాఖ, సమగ్ర శిక్ష, పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా (ఆర్డబ్ల్యూఎస్) తదితర శాఖల అధికారులతో మన బడి?మన భవిష్యత్తు కార్యక్రమానికి సంబంధించిన పనులు పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మన బడి?మన భవిష్యత్తు పనుల్లో ప్రతి దశలోనూ వేగంగా చర్యలు తీసుకుంటేనే జిల్లా రాష్ట్రంలో ముందంజలో ఉంటుందని తెలిపారు. ఏ దశలోనూ జాప్యం జరగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న రివాల్వింగ్ ఫండ్‌ను పూర్తిస్థాయిలో వినియోగించి, ముఖ్యంగా మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యాలు, మేజర్, మైనర్ మరమ్మతుల వంటి అత్యవసర పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని ఆదేశించారు. పూర్తయిన పనులను సంబంధిత ఆన్‌లైన్ పోర్టల్‌లో వెంటనే క్లోజర్ చేయాలని, ఫోటోలు అప్‌లోడ్ చేసి స్టేజ్ కన్వర్షన్ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. భౌతికంగా పూర్తయిన పనులు ఆన్‌లైన్‌లో కూడా ప్రతిబింబించేలా ఇంజినీరింగ్ అసిస్టెంట్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. ఒక పాఠశాలలో నిధులు మిగిలితే అవసరాన్ని బట్టి ట్రాన్స్‌ఫర్ ఆఫ్ ఆబ్జెక్ట్ (టి.ఓ.) ద్వారా ఇతర పాఠశాలల్లో పెండింగ్‌లో ఉన్న అత్యవసర పనులు పూర్తి చేయవచ్చని పేర్కొన్నారు. అందుబాటులో ఉన్న నిధులను పూర్తిగా వినియోగించి పనులు ముగించేలా అధికారులు కార్యాచరణ చేపట్టాలని సూచించారు. ప్రస్తుతం పాఠశాలలు నడుస్తున్న నేపథ్యంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులు చేపట్టాలని, అవసరమైన చోట దశలవారీగా మరమ్మతులు నిర్వహించాలని ఆదేశించారు. పేరెంట్స్ కమిటీలతో సమన్వయం కొనసాగిస్తూ పనుల్లో ఎలాంటి వివాదాలు తలెత్తకుండా మండల విద్యాశాఖ అధికారులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని సూచించారు. అవసరమైతే స్థానిక ప్రజాప్రతినిధులతో కూడా చర్చించి సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. సమావేశంలో డీఈవో యు వి సుబ్బారావు, సమగ్ర శిక్ష ఏపీసి ఆర్ కుముదిని సింగ్, పంచాయతీ రాజ్ శాఖ ఎస్ఈ రమణరావు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సోమశేఖర్, డిఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

# గాంధేయ విలువలు, త్యాగం, ప్రజాసేవకు చిరస్మరణీయ ప్రతీక స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావుస్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు జయంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. జి.లక్ష్మీశ

కందనవోలు ఎన్టీఆర్ ఆదర్శమూర్తి, స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రజానాయకుడు, మాజీ మంత్రి స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు జయంతి సందర్భంగా విజయవాడ కలెక్టరేట్ పీజిఆర్ఎస్ సమావేశ మందిరం నందు మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ, గాంధేయ విలువలు, పెంచుతున్నాయి నిరాడంబర జీవనం, నిస్వార్థ సేవ, నిజాయితీ, చిత్తశుద్ధితో ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడు స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు అని కొనియాడారు. సమాజ సేవనే జీవిత ధ్యేయంగా ఎంచుకుని ప్రతి ప్రజా పదవిని సేవకు వేదికగా మలిచిన అరుదైన నాయకుడని పేర్కొన్నారు. స్వాతంత్ర్యోద్యమంలో చురుకుగా పాల్గొని లాఠీదెబ్బలు, అరెస్టులను ధైర్యంగా ఎదుర్కొన్న ఆయన, వినోబా భావే భూదానోద్యమం స్ఫూర్తితో స్వాతంత్ర్య సమరయోధుడిగా పొందిన ఐదు ఎకరాల భూమిని పేదలకు దానం చేసి మానవతా దృక్పథాన్ని చాటారని తెలిపారు. జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా యువతలో జాతీయ చైతన్యాన్ని పెంపొందించడంలో, రైతుల సంక్షేమం కోసం కృషి చేయడంలో, దివిసీమ ప్రాంతంలో వేలాది ఎకరాల బంజరు భూములను పేదలకు పంపిణీ చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. లోక్‌సభ సభ్యుడిగా, జిల్లా పరిషత్ ఉపాధ్యక్షుడిగా, పంచాయతీ సమితి అధ్యక్షుడిగా ప్రజా సంక్షేమానికి విశేష సేవలందించారని తెలిపారు. రాష్ట్ర మంత్రిగా సాంఘిక సంక్షేమ, మత్స్యశాఖల్లో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అనేక సంస్కరణలు అమలు చేశారని, విద్యా?సాంస్కృతిక శాఖ మంత్రిగా విద్యారంగ అభివృద్ధికి కృషి చేయడంతో పాటు నాగార్జున, కాకతీయ విశ్వవిద్యాలయాల ఏర్పాటుకు విశేషంగా తోడ్పడ్డారని పేర్కొన్నారు. ప్రపంచ తెలుగు మహాసభలను విజయవంతంగా నిర్వహించి తెలుగు భాష, సంస్కృతికి ప్రపంచవ్యాప్తంగా విశిష్ట గుర్తింపు తీసుకువచ్చారని, 1977 దివిసీమ ఉప్పెన అనంతరం సహాయ, పునరావాస కార్యక్రమాలను సమర్థవంతంగా సమన్వయం చేసి వేలాది బాధిత కుటుంబాలకు అండగా నిలిచారని తెలిపారు. గాంధీ క్షేత్రం ద్వారా విద్య, సేవా, ఉపాధి కార్యక్రమాలను విస్తరించి వేలాది కుటుంబాలకు చేయూతనందించారని, మారిషస్, మలేషియా, యునైటెడ్ కింగ్‌డమ్, అమెరికా తదితర దేశాల్లో పర్యటించి ప్రవాస తెలుగు సమాజాన్ని ఏకతాటిపైకి తీసుకురావడంలో విశేష కృషి చేశారని కొనియాడారు. ప్రపంచ తెలుగు మహాసభల నిర్వహణలో ఆయన పోషించిన విశిష్ట పాత్రకు గుర్తింపుగా "తెలుగు దాత"గా ప్రశంసలు అందుకున్నారని గుర్తు చేశారు. నిరాడంబరత, క్రమశిక్షణ, త్యాగం, సేవాతత్పరత, గాంధేయ ఆదర్శాలకు ప్రతిరూపమైన మండలి వెంకట కృష్ణారావు జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, ఆయన ఆశయాలు, విలువలు సమాజానికి చిరకాలం మార్గదర్శకంగా నిలుస్తాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఎం.లక్ష్మీ నరసింహ, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొని స్వర్గీయ మండలం వెంకట్ కృష్ణారావుకు ఘనంగా నివాళులర్పించారు.



# కొల్లేరు వన్యప్రాణి అభయారణ్యానికి ఎకో సెన్సిటివ్ జోన్‌కు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

**జిల్లా స్థాయి సమీక్షలో జిల్లా కలెక్టర్ డీకే బాలాజి**

కందనవోలు మచిలీపట్నంకొల్లేరు వన్యప్రాణి అభయారణ్యానికి ఎకో సెన్సిటివ్ జోన్‌ను జిల్లా పరిస్థితులు, ప్రజల జీవనోపాధి, అభివృద్ధి అవసరాలను సమన్వయం చేస్తూ శాస్త్రీయ ప్రాతిపదికన ఖరారు చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కొల్లేరు వన్యప్రాణి అభయారణ్యం పరిధిలో కృష్ణా జిల్లాలోని గుడివాడ మండలంలోని 12 గ్రామాలు, బాపులపాడు మండలంలోని 5 గ్రామాలకు ఎకో సెన్సిటివ్ జోన్ (ఇజాజి) ప్రకటించే అంశంపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎకో సెన్సిటివ్ జోన్‌ను త్వరితగతిన ఖరారు చేయకపోతే ప్రస్తుతం అమల్లో ఉన్న నిబంధనల ప్రకారం అభయారణ్యం సరిహద్దు నుంచి 10 కిలోమీటర్ల పరిధి డిఫాల్ట్ ఎకో సెన్సిటివ్ జోన్‌గా పరిగణించబడే అవకాశం ఉందన్నారు. కాబట్టి సంబంధిత శాఖలు సమగ్ర అధ్యయనంతో త్వరితగతిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఎలూరు, భీమవరంలో రూపొందించిన ప్రతిపాదనలను కూడా పరిశీలించి అవసరమైన సూచనలు స్వీకరించాలని తెలిపారు. ఎకో సెన్సిటివ్ జోన్ పరిధిలో అనుమతించదగిన, నియంత్రిత, నిషేధిత కార్యకలాపాలపై సమగ్ర అవగాహనతో శాఖల వారీగా తమ అభిప్రాయాలు, సూచనలు సిద్ధం చేసి తదుపరి సమావేశంలో సమర్పించాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో కొల్లేరు వన్యప్రాణి అభయారణ్య మేనేజ్మెంట్ డిఎఫ్ఓ డాక్టర్ ఏ త్రిమూర్తులు రెడ్డి, గుడివాడ ఆర్డీవో జి బాలసుబ్రమణ్యం, కృష్ణా డిఎఫ్ఓ సునీత, డిపిఓ ఎం ధనలక్ష్మి, మత్స శాఖాధికారి అయ్యా నాగరాజా, వ్యవసాయ శాఖ జేడి జ్యోతి రమణి, సర్వే ఏడి లక్ష్మణరావు, పశుసంవర్ధక అధికారి శ్రీనివాసరావు, పిసిబి ఈఈ శ్రీనివాసరావు, ఆర్ అండ్ బి ఈఈ లోకేశ్వరావు, భూగర్భ జల శాఖ ఏడి బిందు శ్రీ, డ్రైనేజీ శాఖ ఈఈ కిరణ్ బాబు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



# బకింగ్ హామ్ కాలువలో గల్లంతైన ఐశ్వర్ మృతదేహం లభ్యం



తాడేపల్లి కందనవోలు ఆగష్టు 4తాడేపల్లి బకింగ్ హామ్ కాలువలో దూకి ఆత్మహత్య చేసుకున్న యువతి శెట్టిపల్లి ఐశ్వర్య (17) మృతదేహం మంగళవారం మెల్లెంపూడి గ్రామం సమీపంలోని కాలువలో లభ్యమైనది. చదువు ఇష్టం లేక మనస్తాపంతో సోమవారం ఉదయం కొత్తూరు తాడేపల్లి బ్రిడ్జి పై నుండి కాలువలో దూకింది. గల్లంతైన ఐశ్వర్య కోసం 6వ బెటాలియన్ ఏపీ, ఎస్ డి ఆర్ ఎఫ్ సిబ్బంది నిన్నటి నుండి గాలింపు చర్యలు చేపట్టారు. మంగళవారం ఉదయం మెల్లెంపూడి వద్ద ఆమె మృతదేహం లభ్యమైనట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఘటనతో ఐశ్వర్య కుటుంబంలో విషాదశాయలు అలముకున్నాయి. ?ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# రేపల్లెలో టీడీపీకి షాక్‌వైయస్సార్‌సీపీలో చేరిన గూడపాటి శ్రీనివాసరావు, ఆయన అనుచరులు







తాడేపల్లి కందనవోలు ఆగష్టు 4గుంటూరు జిల్లా రేపల్లె నియోజకవర్గానికి చెందిన టీడీపీ నాయకుడు, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రధాన అనుచరుడు, ప్రముఖ కాపు నాయకుడు గూడపాటి శ్రీనివాసరావు తన అనుచరులతో సహా, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో మంగళవారం వైసీపీ అధినేత వైఎస్ జగన్ సమక్షంలో చేరారు. వందలాది మంది అభిమానులతో తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయానికి వచ్చిన శ్రీనివాసరావు, మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధినేత వైయస్ జగన్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వైయస్ జగన్ మాట్లాడుతూ, జీఎస్ (గూడపాటి శ్రీనివాసరావు) అన్నతో పాటు, ఎవరైతే ఆయన సహచరులంతా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అవుతున్నారో.. మీ అందరినీ కూడా సాదరంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబంలోకి ఆహ్వానిస్తున్నాను. అదే విధంగా జీఎస్ అన్నను కూడా గుండెల్లో పెట్టుకుంటాను. ఆయన కూడా అన్ని రకాలుగా మంచి చేస్తాడని కచ్చితంగా చెప్పగలుగుతాను. మీరందరూ రావడం సంతోషం. నియోజకవర్గంలో మోహన్‌ను తమ్ముడిగానే భావించి, రాబోయే ఎన్నికల్లో గెలిపించే దిశగా మీరంతా కూడా అడుగులు వేయాలని మీ అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. జీఎస్ అన్న రాకతో, రేపల్లెలో.. మరీ ముఖ్యంగా పట్టణంలో పార్టీ మరింతగా బలపడుతుందని ఆశిస్తున్నానని వైయస్ జగన్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు అంబటి రాంబాబు, పేర్ని వెంకట్రామయ్య (నాని), మేరుగు నాగార్జున, ఎంపీ పీవీ మిథున్‌రెడ్డి, మాజీ ఎంపీ నందిగం సురేష్, రేపల్లె నియోజకవర్గం పార్టీ ఇంఛార్జ్ వీటా నాగమోహనకృష్ణ, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డితో పాటు, పార్టీకి చెందిన పలువురు సీనియర్ నేతలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# సింహాద్రిపురం మండలం కసనూరులో ఆరో విడత భూ రీ-సర్వేపై అవగాహన

సింహాద్రిపురం కందనవోలు ఆగస్టు 4:సింహాద్రిపురం మండలం కసనూరు గ్రామ సచివాలయంలో భూ రీ-సర్వే ప్రక్రియపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని భూముల రీ-సర్వేను పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు ప్రజలకు వివరించారు. రీ-సర్వే సమయంలో భూ యజమానులు అవసరమైన పత్రాలతో సహకరించాలని, భూముల హద్దుల నిర్ధారణ, రికార్డుల సవరణ వంటి అంశాల్లో ప్రజలు అధికారులకు సహకరించాలని సూచించారు. రీ-సర్వే ద్వారా భూ రికార్డుల్లో ఖచ్చితత్వం పెరిగి, భవిష్యత్తులో భూ వివాదాలు తగ్గుతాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పులివెందుల సోషల్ మీడియా ఇంచార్జ వర్ధన్ రెడ్డి,సోమశేఖర్ రెడ్డి , ఎంఆర్వో (తహశీల్దార్), అనురాధ డిప్యూటీ తహశీల్దార్, హరిబాబు వీఆర్వో పుష్పరాజు, పాటు రెవెన్యూ శాఖ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## టైర్ 1 సిటీగా మారుతున్న విశాఖ




విశాఖపట్టణం, ఆగస్టు 4, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రయాణం ఇప్పుడు కేవలం మాటలకే పరిమితం కాకుండా, కళ్లముందే నిజమై కనిపిస్తోంది. ఒకప్పుడు సాధారణంగా ఉన్న రహదారులు నేడు విశాలమైన నేషనల్ హైవేలుగా మారుతుంటే, ఏళ్ల తరబడి ఖాళీగా పడి ఉన్న భూములు ఇప్పుడు పరిశ్రమలతో కళకళలాడుతున్నాయి. సాంప్రదాయ పద్ధతుల్లో సాగిన పాఠశాలలు డిజిటల్ తరగతులుగా రూపాంతరం చెందుతున్నాయి. అలాగే సముద్ర తీర ప్రాంతాల్లో ఆధునిక వసతులతో ఫిషింగ్ హార్బర్లు అందుబాటులోకి వస్తున్నాయి. ప్రతి రంగంలోనూ వస్తున్న ఈ మార్పులు రాష్ట్ర భవిష్యత్తుపై ప్రజలకు కొత్త ఆశలను చిగురింపజేస్తున్నాయి. ఈ ప్రగతికి సాగరతీర నగరం విశాఖపట్నం నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తోంది. గతంలో ఎన్నో ఆకర్షణీయమైన ప్రకటనలు వచ్చినప్పటికీ, ఆచరణలో అనుకున్నంత పురోగతి కనిపించలేదు. కానీ ఇప్పుడు విశాఖ నగరం కొత్త రూపు దిద్దుకుంటోంది. గూగుల్ డేటా సెంటర్, ఆర్సెలర్ మిట్టల్ ప్రాజెక్టులతో పాటు భోగాపురంలో అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులోకి రావడంతో వైజాగ్ ప్రాంతం పెట్టుబడులకు ప్రధాన కేంద్రంగా మారుతోంది. ప్రకటనల స్థానంలో క్షేత్రస్థాయి ఫలితాలు కనిపిస్తుండటంతో నగర రూపురేఖలు వేగంగా మారుతున్నాయి. పరిశ్రమల స్థాపనకు అవసరమైన అనుమతులు, మౌలిక వసతులు వేగంగా లభిస్తుండటంతో పారిశ్రామికవేత్తలు ఏపీ వైపు మొగ్గు చూపుతున్నారు. భూముల కేటాయింపు నుంచి పనుల ప్రారంభం వరకు ప్రభుత్వం వేగంగా నిర్ణయాలు తీసుకుంటోంది. దీనివల్ల నిన్నటివరకు నిర్మానుష్యంగా ఉన్న ప్రాంతాలు కార్పొరేట్ ఆఫీసులు, పరిశ్రమలతో నిండిపోతున్నాయి. ఈ క్రమంలో ఉద్యోగాల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లిన యువత.. మళ్లీ సొంత రాష్ట్రానికే తిరిగి వచ్చి ఉద్యోగాలు సాధించే వాతావరణం నెలకొంటోంది. కేవలం పెద్ద ప్రాజెక్టులే కాకుండా విద్య, నైపుణ్య శిక్షణ, తీర ప్రాంతాల అభివృద్ధికి సమాన ప్రాధాన్యం ఇస్తున్నారు. ఐటీఐల ఆధునీకరణ, నైపుణ్యాభివృద్ధి శిక్షణల ద్వారా యువతకు స్థానికంగానే ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి. సముద్ర తీరాన్ని సమర్థవంతంగా వినియోగించుకుంటూ మత్స్యకారుల సంక్షేమం నుంచి విదేశీ ఎగుమతుల వరకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నారు. ఆంధ్రప్రదేశ్ సాధిస్తున్న ఈ పురోగతి కేవలం ఒక నినాదం కాదు.. అది నిర్మిస్తున్న రహదారులు, తీర్చిదిద్దుతున్న తరగతి గదులు, యువతకు లభిస్తున్న ఉద్యోగాల రూపంలో స్పష్టంగా కనిపిస్తోంది. ప్రణాళికాబద్ధమైన ఆలోచనలు, వేగవంతమైన పనులతో రాష్ట్రం వికాస బాటలో వేగంగా అడుగులు వేస్తోంది.

## తేలప్రోలు వద్ద ఘోర ప్రమాదం

**డివైడర్‌ను ఢీకొట్టి పల్టీలు కొట్టిన ప్రైవేటు బస్సు**

**25 మంది ప్రయాణికులకు గాయాలు - ఏడుగురి పరిస్థితి విషమం**

**చెన్నై నుంచి వైజాగ్ వెళ్తుండగా అర్ధరాత్రి దాటాక ప్రమాదంక్షతగాత్రులు పిన్నమనేని ఆస్పత్రికి తరలింపు**

ఉంగుటూరు, ఆగస్టు 4 ,ఉంగుటూరు మండలం తేలప్రోలు సమీపంలో జాతీయ రహదారిపై సోమవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. చెన్నై నుంచి వైజాగ్‌కు 25 మంది ప్రయాణికులతో వెళ్తున్న 'బి.ఎల్.ఎమ్' (ఃఒఓ) ట్రావెల్స్‌కు చెందిన ప్రైవేట్ బస్సు అదుపుతప్పి డివైడర్‌ను బలంగా ఢీకొట్టింది. అనంతరం రహదారిపైనే పల్టీలు కొట్టింది. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న 25 మంది గాయపడగా, వారిలో ఏడుగురి పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు సమాచారం. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో ఉన్న ప్రయాణికులు ఒక్కసారిగా అరుపులు, కేకలతో తీవ్ర భయాందోళనకు గురయ్యారు. బస్సు మితిమీరిన వేగంతో ప్రయాణించడం వల్లే అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టి బోల్తా పడిందని ఘటనా స్థలంలో ఉన్న ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ప్రమాదంపై సమాచారం అందుకున్న వెంటనే ఉంగుటూరు పోలీసులు, 108 అత్యవసర సేవల సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులను బస్సు అద్దాలు పగలగొట్టి వెలుపలికి తీశారు. గాయపడిన 18 మంది స్వల్ప గాయాలతో బయటపడగా, తీవ్రంగా గాయపడిన ఏడుగురిని తక్షణ చికిత్స నిమిత్తం పిన్నమనేని సిద్ధార్థ ఆసుపత్రికి తరలించారు. వీరిలో కొందరి పరిస్థితి ఇంకా విషమంగానే ఉందని ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. ఈ ప్రమాదం కారణంగా జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. పోలీసులు వెంటనే స్పందించి క్రేన్ సహాయంతో బోల్తా పడిన బస్సును రోడ్డుపై నుంచి పక్కకు తొలగించి, ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి డ్రైవర్ నిర్లక్ష్యమే కారణమా లేక బస్సులో ఏవైనా సాంకేతిక లోపాలు తలెత్తాయా అనే కోణంలో విచారణ జరుపుతున్నారు

## కడప విమానశ్రయం మాజీ అధికారికి 3 ఏళ్ల జైలు శిక్ష

కర్నూలు,లంచం తీసుకుంటూ పట్టుబడిన మాజీ ఇంచార్జ్ డైరెక్టర్ ంఉ ఓ ముకుందగిరి రంగాచారి శ్రీనివాసన్ కు 3ఏళ్ల జైలు శిక్ష, 50 వేలు జరిమానా కర్నూలు సిబిఐ ప్రత్యేక కోర్టు విధించింది. పెండింగ్ బిల్లులను త్వరగా మంజూరుతో పాటు సంస్థను బ్లాక్ లిస్ట్ లో పెట్టకుండా ఉ ండేందుకు ముకుందగిరి రంగాచారి శ్రీనివాసన్ లంచం డిమాండ్ చేసాడు. 2005 జులై 24 వ తేదీ 25 వేలు లంచం తీసుకుంటూ ముకుందగిరి రంగాచారి శ్రీనివాసన్ సిబిఐకి దొరికిపోయాడు. అతనిపై 2016 ఫిబ్రవరి 29న చార్జీషిట్ దాఖలు అయింది.

## నారా లోకేష్ కేంద్రంగా రాజకీయాలు


విజయవాడ, ఆగస్టు 4,ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో విచిత్ర పరిస్థితులు నెలకొన్నాయి. విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కేంద్రంగా రాజకీయాలు పరిభ్రమిస్తున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి లోకేష్ క్రియాశీలక పాత్ర పోషిస్తుండటం అందరికి తెలిసిందే. అధికార పక్షంలో ఆయనే కీలకమయ్యారు. ప్రతిపక్షం కూడా ఆయన పైనే గురి పెట్టింది. దాంతో లోకేష్ గ్రాఫ్ పెరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు వయసు 75 సంవత్సరాలు దాటాయి. ఇప్పటికే అయన నాలుగు సార్లు ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేశారు. 16 ఏళ్ళ ముఖ్యమంత్రిగా సుదీర్ఘకాలం పనిచేసిన ఏకైక ముఖ్యమంత్రిగా రికార్డు సృష్టించారు. అయితే రాబోయే కాలంలో తన కుమారుడు లోకేష్ ను ముఖ్యమంత్రిని చేయాలని భావిస్తున్నట్టు చెబుతున్నారు. ఇప్పటికే టీడీపీ వర్కింగ్ ప్రసిడెంట్ పదవి అప్పజెప్పారు. పార్టీ కీలక అంశాలని కుమారుడికి అప్పగించేశారు. ఇక మిగిలింది పట్టాభిషేకం. పరిపాలనా అనుభవం కోసం విదేశాలు తిప్పుతున్నారు. తరచుగా ఢిల్లీకి పంపిస్తున్నారు. కేంద్రంలోని మంత్రులతో మాట్లాడిస్తున్నారు. ప్రభుత్వంలో తీసుకునే



కీలక నిర్ణయాలలో లోకేష్ ను ఇన్వాల్వ్ చేస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. రాబోయే కాలంలో లోకేష్ ముఖ్యమంత్రి కావడం ఖాయంగా కనిపిస్తుంది. ప్రతిపక్ష వైసీపీ లోకేష్ ను టార్గెట్ చేసుకొని రాజకీయాలు చేస్తుండడం గమనించవచ్చు. నిన్నా మొన్నటి వరకు లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్నారంటూ విమర్శలు గుప్పించిన వైసీపీ ఇప్పుడు డీఎస్సి అక్రమాల గురించి పోరాటం స్టార్ట్ చేసింది. కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తరహాలోనే లోకేష్ తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు చేసింది. అంటే భవిష్యత్తులో తాము లోకేష్ తోనే పోరాడాల్సి వస్తుందని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్థిర నిర్ణయానికి వచ్చారని విశ్లేషకులు చెబుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లను సైతం పక్కన పెట్టి లోకేష్ పై బాణం ఎక్కు పెట్టడం దీనికి నిదర్శనమని పేర్కొంటున్నారు . మొత్తం మీద అటు అధికార పార్టీ లోకేష్ చుట్టూ తిరుగుతుంటే ఇటు ప్రతిపక్షం కూడా లోకేష్ కేంద్రంగానే విమర్శలు గుప్పిస్తుండడం విశేషం.

## ఆశావహులు.. అదుపు తప్పుతున్నారా

కాకినాడ, ఆగస్టు 4, టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు ధిక్కార స్వరం వినిపిస్తున్నారా? స్థానికంగా తన హవాను పెంచుకునేందుకు ప్రయత్నిస్తున్నారా? అంటే.. అవుననే సమాధానమే టీడీపీ వర్గాల్లో వినిపిస్తోంది. కాకినాడ పోర్టును విస్తరించే పనులకు ఆయన సుముఖంగానే ఉన్నా.. పార్టీ పరంగా ఆయన వ్యవహరించడం లేదనే టాక్ వినిపిస్తోంది. కాకినాడ పోర్టుకు కోన పోర్టుగా పేరు పెట్టాలన్నది యనమల డిమాండ్. అయితే.. ఇది సాధ్యమేనా? అనేది ప్రశ్న పైగా ఎవరికీ లేని ఈ డిమాండ్ విషయంలో యనమల స్థానికతను పురిగొల్పుతున్నారు. పోర్టుకు అవసరమైన భూములు ఇస్తోంది కోనసీమ ప్రాంత రైతులని, కాబట్టి.. పోర్టుకు కోన



పేరు పెట్టాలన్నది యనమల సూచన. ఇదే ఇప్పుడు డిమాండ్‌గా మారుతోంది. ఈ నెల 20లోగా ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకుని కోన పోర్టుగా పేరు నిర్ధారించాలని.. లేకపోతే, ప్రజల ఆకాంక్షల మేరకు తాను కూడా వ్యవహరిస్తానని చెప్పు కొచ్చారు. ఈ వ్యవహారంపై ఆయన ప్రభుత్వానికి లేఖ కూడా రాశారు. తాజాగా స్థానికులతో భేటీ కావడం మరింత ఆసక్తిగా మారింది. కోన సీమ రైతుల నుంచి భూములు తీసుకుంటున్నారని, అలాంటప్పుడు కాకినాడ పోర్టు అని పేరు ఎందుకని ఆయన చెబుతున్నారు. అయితే.. వాస్తవానికి.. భూములు తీసుకున్నంత మాత్రాన అదే పేరును ఉంచాలని ఏమీ లేదు. ఈ విషయం తెలిసినప్పటికీ.. యనమల మాత్రం తన దారి తనదే అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. స్థానికంగా ఇది పెద్ద ఉద్యమంగా మారాలని ఆయన ఆకాంక్షిస్తున్నట్టు తెలుస్తోంది. ప్రాధాన్యం కొరవడడంతోనే.. ఇటు పార్టీలోను, అటు ప్రభుత్వంలోనూ యనమల ప్రాధాన్యం ఒకప్పుడు ఉన్నట్టుగా ఇప్పుడు లేదు. గతంలో తిప్పిన చక్రం.. ఇప్పుడు మూలబడినట్టుగా ఆయన పరిస్థితి మారిపోయింది. ఎమ్మెల్సీగా రిటైరైన తర్వాత.. రాజ్యసభ ఆశించారు. లేదా గవర్నర్ గిరీ కోసం ప్రయత్నిస్తున్నారు. ఈ రెండు చేజారుతున్నా యి. పైగా తన ముందు రాజకీయాల్లోకి వచ్చిన వారికి పదవులు దక్కుతున్నాయి. ఈ నేపథ్యంలో పార్టీ తనను పూర్తిగా పక్కన పెడుతోందని గ్రహిస్తున్న ఆయన.. ఇలా.. కీలక విషయాలపై ఫోకస్ చేశారని రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్న మాట.

## వేమండలో '2 ఏళ్ల నమ్మకం - అభివృద్ధి, సంక్షేమం'

**పాల్గొన్న విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు**

**రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే**

**ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించిన యార్లగడ్డ**

**వేమండలో ఇప్పటివరకు రూ.1.25 కోట్ల అభివృద్ధి పనులు పూర్తయ్యాయని వెల్లడి**

**కలవపాముల రహదారి అభివృద్ధికి ప్రత్యేక నిధులు సాధిస్తామని హామీ**

**గత ప్రభుత్వం రహదారులను నిర్లక్ష్యం చేసిందని ఎమ్మెల్యే యార్లగడ్డ విమర్శ**

గన్నవరం,ఉంగుటూరు మండలం వేమండ గ్రామంలో సోమవారం నిర్వహించిన '2 ఏళ్ల నమ్మకం ? అభివృద్ధి, సంక్షేమం' కార్యక్రమంలో ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పాల్గొన్నారు. అంతకుముందు రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. అనంతరం కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ గత రెండేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, గన్నవరం నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధి పనులను కరపత్రాల ద్వారా ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం అభివృద్ధిని పూర్తిగా విస్మరించడంతో రహదారులు దయనీయ స్థితికి చేరుకున్నాయని విమర్శించారు. గత ఐదేళ్లలో గుడివాడ - కలవపాముల, తరిగొప్పల - మానికొండ తదితర ప్రాంతాలకు వెళ్లే రహదారులు గుంతలమయంగా మారినా పట్టించుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దెబ్బతిన్న రహదారులలో సుమారు 80 శాతం మేర అభివృద్ధి పనులు పూర్తి చేశామని, మిగిలిన పనులను కూడా దశలవారీగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. వేమండ గ్రామంలో ఇప్పటికే ఆరు సీసీ రోడ్లు, పంచాయతీ కార్యాలయ మరమ్మతులు, వాటర్ ట్యాంక్ మరమ్మతులు, హెడ్ పంప్ ఏర్పాటు వంటి పనులు చేపట్టినట్లు చెప్పారు. ఆర్డీఎస్ఎస్ పథకం కింద రూ. 37 లక్షల వ్యయంతో 250 విద్యుత్ స్తంభాల మార్పిడి, ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు, రూ. 12 లక్షలతో వ్యవసాయ విద్యుత్ సేవల అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు. గ్రామంలో ఇప్పటివరకు సుమారు రూ. 1.25 కోట్ల విలువైన అభివృద్ధి పనులు పూర్తయ్యాయని తెలిపారు. కలవపాముల రహదారి అభివృద్ధికి సుమారు రూ. 1.70 కోట్లుఅవసరమవుతున్నాయని, ఈ సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి ప్రత్యేక నిధులు సాధించేందుకు కృషి చేస్తానన్నారు. గ్రామంలో మిగిలిన సిమెంట్ రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాల పనులకు కూడా ప్రాధాన్యమిస్తూ రాబోయే రోజుల్లో మరిన్ని నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. సంక్షేమంతో పాటు అభివృద్ధిని సమానంగా ముందుకు తీసుకెళ్తున్నామని, ప్రజలు కోరిన ప్రతి సమస్య పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉంగుటూరు మండల తహసీల్దార్ జలాది విమల కుమారి, ఎంపీడీవో ఈ సత్య కుమార్, మండల టిడిపి అధ్యక్షులు కొలుసు రవీంద్రబాబు, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి కుందేటి చంద్రశేఖర్, తోట నాగభూషణం, కాపుదాసి సునీల్, గన్నవరం ఏఎంసీ డైరెక్టర్ కొండేటి వెంకటేశ్వరరావు, తేలప్రోలు పిఎసిఎస్ చైర్ పర్సన్ ఆరుమళ్ళ కృష్ణారెడ్డి, ఉయ్యూరు మురళి, బెజవాడ నాగేశ్వరరావు, రాజబోయిన శివాజీ, తుమ్మల జగదీష్, యర్రగుంట్ల వినోద్, చల్లగుల్ల సందీప్, కొసరాజు సాయిరాం, పసుపులేటి సుబ్బారావు, కానూర్ల శ్రీను, పకీరు, పొన్నగంటి బాలకృష్ణ, వెనిగళ్ళ రాము, గంప భీమయ్య, యలమంచిలి దినేష్, మరీదు శ్రీను, శివరాం, తుమ్మల లత, పొట్లూరి భువనేశ్వరి జనసేన నాయకులు చిమట రవి వర్మ తదితరులు పాల్గొన్నారు.

## మెట్రో రైల్ ప్రాజెక్ట్ పనుల్లో కీలక ముందడుగు



విజయవాడ, ఆగస్టు 4, అమరావతి రాజధాని ప్రాంతంలో ప్రజారవాణా వ్యవస్థను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న విజయవాడ మెట్రో రైల్ ప్రాజెక్ట్ పనుల్లో మరో కీలక ముందడుగు పడింది. ప్రాజెక్ట్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసేందుకు సంబంధిత అధికారులు సోషల్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ సర్వేను అధికారికంగా ప్రారంభించారు. భూసేకరణ వల్ల స్థానిక ప్రజలు, వ్యాపార సంస్థలపై పడే ప్రభావాన్ని శాస్త్రీయంగా అంచనా వేసి, వారికి తగిన పరిహారం , పునరావాసం కల్పించడమే ఈ సర్వే ప్రధాన ఉద్దేశం. దీనికి సంబంధించి త్వరలోనే ప్రభావిత ప్రాంతాల ప్రజలతో రౌండ్ టేబుల్ సమావేశాలు, బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించేందుకు షెడ్యూల్ సిద్ధం చేస్తున్నారు. విజయవాడ మెట్రో మొదటి విడత నిర్మాణంలో భాగంగా రెండు ప్రధాన కారిడార్లను ప్రతిపాదించారు. మొదటి కారిడార్ పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ నుండి గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయం వరకు విస్తరించి ఉండగా.. రెండో కారిడార్ ఖజౌబా నుండి పెనమలూరు వరకు సాగనుంది. ఈ రెండింటికీ ప్రధాన రవాణా కేంద్రమైన పండిట్ నెహ్రు బస్ స్టషన్ వద్దే రెండు ప్రత్యేక మెట్రో స్టేషన్లను ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేశారు. నగరం నడిబొడ్డున ఉన్న బస్ స్టేషన్, రైల్వే స్టేషన్లతో పాటు గన్నవరం ఎయిర్‌పోర్టును మెట్రో ద్వారా అనుసంధానించడం వల్ల ప్రయాణికులకు సత్వర , సునాయాస రవాణా వసతి లభించనుంది. గతంలో నిలిచిపోయిన ఈ మెట్రో ప్రాజెక్ట్‌ను మళ్లీ పట్టాలెక్కించేందుకు ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తుండటంతో విజయవాడ , అమరావతి పరిసర ప్రాంతాల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ప్రాజెక్ట్‌కు అవసరమైన అనుమతులు, డిజైన్లు , భూసేకరణకు సంబంధించిన పనులు సమాంతరంగా జరుగుతుండటం ప్రాజెక్ట్ అమలుపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని స్పష్టం చేస్తోంది. సోషల్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ , ప్రజాభిప్రాయ సేకరణ పూర్తయిన వెంటనే భూసేకరణ తుది ప్రక్రియ ప్రారంభమై, విజయవాడ మెట్రో నిర్మాణ పనులు క్షేత్రస్థాయిలో ప్రారంభం కానున్నాయి.

## కిడ్నాప్ కేసులో వైసీపీ నేత అరెస్ట్..

**గుజరాత్‌లో పట్టుబడ్డ మాజీ ఎమ్మెల్యే ముస్తఫా**

**కొద్ది రోజులుగా తప్పించుకు తిరుగుతున్న ముస్తఫా**

**టెక్నికల్ నిఘా సాయంతో నిందితుడి ఆచూకీ గుర్తింపు**

వైసీపీ నేత, గుంటూరు తూర్పు మాజీ ఎమ్మెల్యే మహ్మద్ ముస్తఫాను పోలీసులు అరెస్ట్ చేశారు. కిడ్నాప్ కేసుకు సంబంధించి గత కొన్ని రోజులుగా పరారీలో ఉన్న ఆయన్ను నూజివీడు పోలీసులు గుజరాత్‌లో అదుపులోకి తీసుకున్నారు. సాంకేతిక నిఘా సాయంతో ముస్తఫా ఆచూకీని గుర్తించి అరెస్ట్ చేసినట్లు పోలీసులు వెల్లడించారు. కేసు నేపథ్యం: ఇటీవల పొగాకు లోడ్‌తో వెళ్తున్న ఒక వాహనాన్ని ముస్తఫా కుమారుడు, అతని అనుచరులు అడ్డగించారు. ఆ వాహనంలో ఉన్న పొగాకు వ్యాపారితో పాటు మరో వ్యక్తిని కిడ్నాప్ చేసి బంధించారు. బాధితుల కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో, వారు రంగంలోకి దిగి కిడ్నాప్‌కు గురైన ఇద్దరినీ సురక్షితంగా విడిపించారు. ఈ ఘటనకు సంబంధించి ఇప్పటికే ఐదుగురిని అరెస్ట్ చేశారు. ఈ కేసు దర్యాప్తులో భాగంగా తొలుత ముస్తఫా కుమారుడిపై కిడ్నాప్ కేసు నమోదు చేశారు. అయితే, విచారణలో ఈ కిడ్నాప్‌తో మాజీ ఎమ్మెల్యే ముస్తఫాకు కూడా సంబంధం ఉన్నట్లు తేలింది. దీంతో ఆయనపై కిడ్నాప్, బెదిరింపుల కింద కేసులు నమోదు చేశారు. అప్పటి నుంచి ముస్తఫా అజ్ఞాతంలోకి వెళ్లగా, చివరకు సాంకేతిక ఆధారాలతో ఆయన గుజరాత్‌లో ఉన్నట్లు గుర్తించిన పోలీసులు అక్కడకు వెళ్లి అరెస్ట్ చేశారు. ముస్తఫా అరెస్ట్‌ను పోలీసులు అధికారికంగా ధ్రువీకరించారు.

## ప్రభుత్వ ఏరియా వైద్యశాల అభివృద్ధికి చర్యలు

**ఆసుపత్రి అభివృద్ధి సంఘం సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ**

నరసరావుపేట,పల్నాడు జిల్లా నరసరావుపేట ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో ఆసుపత్రి అభివృద్ధి సంఘం సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నరసరావుపేట ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేశారన్నారు. ప్రస్తుతం దాదాపు 200 పడకలతో అన్ని విభాగాల్లో సర్జరీలు, ఓపీ సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఈ నెలలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి పర్యటన ఉన్న నేపథ్యంలో ఆసుపత్రికి అవసరమైన మౌలిక సదుపాయాలపై చర్చించి మంత్రి దృష్టికి తీసుకెళ్లేందుకే హెచ్ డి ఎస్ సమావేశం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పాత ఏరియా ఆసుపత్రి భవనాలను తొలగించి అక్కడ తల్లీబిడ్డల ఆరోగ్య సముదాయం నిర్మించనున్నట్లు వెల్లడించారు. ఇందుకు ఇప్పటికే నాబార్డు ద్వారా రూ. 55 కోట్ల నిధులు మంజూరయ్యాయని, మంత్రి పర్యటన తర్వాత నిర్మాణ ప్రణాళికలను ఖరారు చేస్తామన్నారు. అలాగే రోగులకు తాగునీటి సరఫరా, రెస్ట్ రూమ్స్ ఏర్పాటుకు సమావేశంలో తీర్మానం చేసినట్లు తెలిపారు. కలెక్టర్ పర్యవేక్షణలో ఈ పనులను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ కమిటీ చైర్మన్ లక్కిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, కమిటీ సభ్యులు డాక్టర్ భారతీ దేవి, మిరియాల వెంకట సుబ్బమ్మ, తవ్వా మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## మారుతున్న రాజకీయాలు

ఒకప్పుడు రాజకీయాల్లో ప్రజల మనసు గెలవాలంటే పాదయాత్రే ప్రధాన ఆయుధంగా ఉండేది. వేల కిలోమీటర్లు నడిచి ప్రజల సమస్యలు తెలుసుకోవడం ద్వారా నాయకులు తమ రాజకీయ ప్రస్థానాన్ని బలోపేతం చేసుకునేవారు. కానీ కాలం మారుతోంది? రాజకీయ కమ్యూనికేషన్ కూడా మారుతోంది. ఇప్పుడు జాబ్ మేళాలు, మెడికల్ క్యాంపులు, మహిళా సమావేశాలు, స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు, సోషల్ మీడియా ద్వారా ప్రజలకు చేరువ కావడం వంటి కొత్త పద్ధతులు రాజకీయాల్లో ప్రాధాన్యం సంతరించుకుంటున్నాయి. మరి నిజంగానే పాదయాత్రల యుగానికి ప్రత్యామ్నాయం వచ్చిందా?తెలుగు రాష్ట్రాల్లో గత రెండు దశాబ్దాలుగా పాదయాత్రలు రాజకీయ విజయానికి కీలక వ్యూహంగా నిలిచాయి. 2003లో వై.ఎస్. రాజశేఖర రెడ్డి చేపట్టిన పాదయాత్ర, ఆ తర్వాత చంద్రబాబు నాయుడు నిర్వహించిన "వస్తున్నా మీ కోసం", వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన "ప్రజా సంకల్ప యాత్ర" వంటి కార్యక్రమాలు రాజకీయంగా పెద్ద మైలురాళ్లుగా నిలిచాయి. ప్రజలతో ప్రత్యక్షంగా మమేకం కావడానికి ఇవి సమర్థమైన వేదికలుగా మారాయి.అయితే ప్రస్తుతం పరిస్థితులు మారుతున్నాయని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. సోషల్ మీడియా విస్తరణతో నాయకుడు ఒక గ్రామంలో చేసిన కార్యక్రమం క్షణాల్లోనే లక్షల మందికి చేరుతోంది. దీంతో ప్రజలను కలవడానికి పాదయాత్ర ఒక్కటే మార్గం కాదనే భావన బలపడుతోంది. ఇక ప్రజల అంచనాల్లో కూడా మార్పు కనిపిస్తోంది. "ఎంత నడిచారు?" అనే ప్రశ్న కంటే "ఏం చేశారు?" అనే ప్రశ్నకు ఇప్పుడు ఎక్కువ ప్రాధాన్యం లభిస్తోంది. ముఖ్యంగా యువత ఉద్యోగాలు, నైపుణ్యాభివృద్ధి, ఆరోగ్యం, విద్య వంటి అంశాలపై నాయకుల చర్యలను గమనిస్తోంది. అందుకే రాజకీయ నాయకులు కూడా సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల్లో నిరంతర ఉనికిని చాటుకునేందుకు ప్రయత్నిస్తున్నారు.ఇటీవలి కాలంలో మెగా జాబ్ మేళాలు, ఉచిత వైద్య శిబిరాలు, మహిళా సంఘాలతో సమావేశాలు, రైతు అవగాహన సదస్సులు, స్కిల్ ట్రైనింగ్ క్యాంపులు, విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు వంటి కార్యక్రమాలు విస్తృతంగా కనిపిస్తున్నాయి. ఇవి ఏ ఒక్క పార్టీకి మాత్రమే పరిమితం కాకుండా వివిధ రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు అమలు చేస్తున్న కార్యక్రమాలుగా మారుతున్నాయి.అదే సమయంలో ప్రచార విధానంలో కూడా గణనీయమైన మార్పు కనిపిస్తోంది. ఒకప్పుడు పోస్టర్లు, భారీ బహిరంగ సభలు ప్రధాన ప్రచార సాధనాలైతే, ఇప్పుడు రీల్స్, షార్ట్ వీడియోలు, లైవ్ స్ట్రీమింగ్, డిజిటల్ కమ్యూనికేషన్ కీలక పాత్ర పోషిస్తున్నాయి. స్థానిక స్థాయిలో చిన్న సమావేశాలు నిర్వహిస్తూ ప్రజలతో నిరంతర సంబంధాన్ని కొనసాగించే ప్రయత్నాలు పెరుగుతున్నాయి. అయితే రాజకీయ విజయాన్ని ఒక్క అంశంతోనే ముడిపెట్టలేమని విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు. పార్టీ బలం, అభ్యర్థి వ్యక్తిత్వం, స్థానిక పరిస్థితులు, ప్రభుత్వ పనితీరు, ఎన్నికల సమయంలో నెలకొనే రాజకీయ వాతావరణం వంటి అనేక అంశాలు కలిసి ఫలితాలను ప్రభావితం చేస్తాయి.భారతదేశంలో డిజిటల్, సోషల్ మీడియా విస్తరణ నేపథ్యంలో, ప్రజా చర్చ మరియు ప్రజాభిప్రాయ స్వయంప్రతిపత్తి సవాలుకు గురయ్యాయి. భారతదేశపు 2019 సార్వత్రిక ఎన్నికలు, నిజమైన డిజిటల్ వినియోగ సమాజంలో జరిగిన మొట్టమొదటి జాతీయ ఎన్నికలు. ఈ ఎన్నికలలో, ఓటర్లలో సుమారు సగం మందికి డిజిటల్ మార్గాలు అందుబాటులో ఉండగా, మరో మూడో వంతు మందికి సోషల్ మీడియా అందుబాటులో ఉంది. ప్రపంచ పోకడకు అనుగుణంగా, భారతీయ రాజకీయ నాయకులు తమ మద్దతుదారులతో నేరుగా మమేకమవ్వడానికి, రోజువారీ రాజకీయ సంభాషణల కోసం సోషల్ మీడియాను ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. జిటల్ వేదికలపై కార్యకలాపాలను, అలాగే అవి విస్తృత రాజకీయ సమీకరణ నుండి ఏ విధంగా విడదీయరానివిగా ఉన్నాయో విశ్లేషిస్తుంది.ఔజూలోని దక్షిణాసియా అధ్యయనాల సంస్థ మరియు కొన్రాడ్ అడెనార్ స్టిఫ్టుంగ్ నిర్వహించిన ఒక వర్క్‌షాప్‌లో ఈ పత్రాల ముసాయిదా ప్రతులు సమర్పించబడ్డాయి."ప్రధాన మీడియా స్రవంతిని బీజేపీ తన నియంత్రణలోకి తీసుకుంది" అని కాంగ్రెస్ సోషల్ మీడియా విభాగం హెడ్ సుప్రియా శ్రీనేత్ అన్నారు.మా నిధులను స్తంభింపచేశారు. ప్రకటనలపై ఖర్చు పెట్టేందుకు మా దగ్గర డబ్బులు లేవు" అని ఆమె అన్నారు. ఎన్నికలకు ముందుగా ఆదాయపు పన్ను విభాగం తీసుకున్న చర్యల గురించి ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వం రాజకీయ ప్రతీకారం తీర్చుకుంటోందని కాంగ్రెస్ నాయకులు ఆరోపిస్తున్నారు. అయితే, దర్యాప్తు సంస్థలు స్వతంత్రంగా పనిచేస్తున్నాయని, దీనిలో తమ పాత్రేమీలేదని ప్రభుత్వం అంటోంది."ఇలాంటి ఇబ్బందుల నడుమ ఓటర్లను చేరుకునేందుకు ఇన్‌ఫ్లూయెన్సర్లు వారధిలా పనిచేస్తున్నారు. మా పార్టీ సిద్ధాంతాలపై విశ్వాసం ఉండేవారితోపాటు మా వర్క్‌ను సోషల్ మీడియాలో షేర్ చేయాలనుకునేవారితో మేం కలిసి పనిచేస్తున్నాం" అని ఆమె చెప్పారు.సోషల్ మీడియాను ప్రజాస్వామ్యీకరించడంలో ఇన్‌ఫ్లూయెన్సర్లు సాయం చేస్తున్నారని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) మాజీ పొలిటికల్ అడ్వైజర్ అంకిత్ లాల్ అన్నారు.ద దేశ్‌భక్త్ యూట్యూబ్ చానెల్ నడిపే మాజీ జర్నలిస్టు ఆకాశ్ బెనర్జీ మాట్లాడుతూ ఇన్‌ఫ్లూయెన్సర్లు తమ హద్దులను చెరిపేసుకుంటూ ఒక్కో అడుగు ముందుకు వెళ్తున్నారని చెప్పారు.జర్మనీ నుంచి యూట్యూబ్ చానెల్ నడిపిస్తున్న ధ్రువ్ రాఠీ తాజాగా చేసిన 'ఈజ్ ఇండియా బికమింగ్ ల డిక్టేటర్‌షిప్?' వీడియోను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. ఆ వీడియోకు ఇప్పటివరకూ 24 మిలియన్ల వ్యూస్ వచ్చాయి. దీనిపై ప్రభుత్వం స్పందించలేదు.'ఆ వీడియో తర్వాత డిక్టేటర్‌షిప్ అనే పదంపై చాలా చర్చ కొనసాగింది. ఇలా జరగడం నేను ముందెన్నడూ చూడలేదు" అని బెనర్జీ అన్నారు.

# గుడివాడ రైతు బజార్‌లో తక్కువ ధరల బియ్యం కౌంటర్ ప్రారంభించిన.... ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**ప్రజలకు బియ్యం అందిస్తూ తక్కువ ధరకు స్టీమ్,రా బియ్యం విక్రయాలు మొదలుపెట్టిన....ఎమ్మెల్యే**
**పనిచేసే ప్రభుత్వమంటే కూటమి ప్రభుత్వమే...గుడివాడ అభివృద్ధికి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారం...**
**.వర్షం వస్తే నీళ్లలో కూరగాయలు అమ్మే రైతు బజార్... అభివృద్ధిని కళ్లారా చూస్తున్నాం....**
**అందరం కలిసి మన ఊరును స్పెషల్ గుడివాడగా... ఎన్టీఆర్ గుడివాడగా మార్చుకుందాం**
**24 గంటల్లో రైతుల ఖాతాల్లో నగదు జమ...రైతు సంక్షేమానికి పెద్దపీట**
**బహిరంగ మార్కెట్ క్వాలిటీనే తక్కువ ధరకు ఇస్తున్నాం:రైస్ మిల్లర్స్.**

గుడివాడ ఆగస్టు 04: ప్రజలకు మంచి జరుగుతుందంటే కూటమి ప్రభుత్వం సత్వరమే స్పందిస్తుందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. పేద వర్గాలకు మేలు చేసేందుకు ఏర్పాటుచేసిన తక్కువ ధరకు బియ్యం విక్రయ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. గుడివాడ రైతు బజార్‌లో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తగ్గింపు ధరల బియ్యం విక్రయ ప్రత్యేక కౌంటర్లను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మంగళవారం ఉదయం ప్రారంభించారు.ఈ సందర్భంగా కొనుగోలుదారులకు బియ్యం అందించి విక్రయాలను ఎమ్మెల్యే రాము లాంఛనంగా ప్రారంభి, బియ్యం నాణ్యతను పరిశీలించారు.అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే రాము మాట్లాడారు....కూటమి ప్రభుత్వ హయాంలో ప్రజలకు మంచి చేసే అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.ప్రజలకు మేలు జరుగుతుందనుకుంటే ప్రభుత్వం, మేము అందరం సత్వరమే స్పందించి చర్యలు తీసుకుంటామని చెప్పారు.ధరలు పెరుగుతున్నాయన్న ఉద్దేశంతో తక్కువ ధరకు ప్రజలకు బియ్యం అందించాలనే లక్ష్యంతో మంత్రి నాదెండ్ల మనోహర్ 23వ తేదీన ఈ ప్రక్రియను ప్రారంభించారనీ అన్నారు. కేవలం 8 రోజుల వ్యవధిలో సంబంధిత చర్యలను పూర్తి చేయడమే కాకుండా యాప్‌ను కూడా అందుబాటులోకి తెచ్చారనీ తెలిపారు. ఇదే కూటమి ప్రభుత్వ గొప్పతనమని ,పనిచేసే ప్రభుత్వమంటే కూటమి ప్రభుత్వమేనని ఆయన ఉద్ఘాటించారు.ప్రజలకు మంచి జరగాలనే లక్ష్యంతో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి స్టీమ్, రా బియ్యాన్ని తక్కువ ధరకే అందిస్తున్నామని,ఈ కార్యక్రమాన్ని పేద ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలనీ పిలుపునిచ్చారు.రైతులపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తోందనీ, ధాన్యం విక్రయించిన 24 గంటల్లోపు రైతుల ఖాతాల్లో నగదు జమ చేయడం చాలా గొప్ప విషయం అన్నారు. గతంలో జనవరిలో వచ్చిన సంచులు రాని పరిస్థితి ఉండేదనీ,ధాన్యం అమ్మిన నెలల తర్వాత కూడా డబ్బు జమ కాక రైతులు అనేక ఇబ్బందులు పడేవారనీ గుర్తు చేశారు.రాష్ట్ర అభివృద్ధికి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎంతో కృషి చేస్తున్నారనీ, వారి సహకారంతో గుడివాడలో అనేక మార్పులు వచ్చాయన్నారు. మనం ఉన్న గుడివాడ రైతు బజార్ గతంలో వర్షం వస్తే నీళ్లలో కూరగాయలు అమ్మేవారు. ఇప్పుడు ఎంత మారిందో కళ్లారా చూడవచ్చనీ తెలిపారు.ప్రజలందరితో కలిసి పనిచేస్తే ఎంత సాధించవచ్చో సీఎం చంద్రబాబు చూపించారన్నారు.గొప్ప గొప్ప కార్యక్రమాలు చేసుకుంటూ మన ఊరు స్పెషల్ గుడివాడగా అభివృద్ధి చేసుకుంటూ... అన్న ఎన్టీఆర్ గుడివాడగా మార్చుకుందామని ఎమ్మెల్యే రాము ఆకాంక్షించారు.కూటమి నాయకులు మాట్లాడుతూ...రాష్ట్రంలోని 115 రైతు బజార్లలో, 500 వరకు రైస్ మిల్లుల లేఅవుట్‌లలో మనిషికి 10 కిలోల చొప్పున బియ్యం విక్రయాలు చేపట్టినట్లు తెలిపారు. ఈ మంచి కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూజిల్లాలోని అన్ని రైతు బజార్లతో పాటు,30 రైస్ మిల్ పాయింట్ల ద్వారా విక్రయాలు ప్రారంభించామని తెలిపారు. బహిరంగ మార్కెట్‌లో ఏ క్వాలిటీ ఉంటుందో అదే క్వాలిటీని తక్కువ ధరకు 10 కిలోల వరకు ఇస్తున్నాం అని వివరించారు.ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, గుడివాడ జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్,గుడివాడ తాసిల్దార్ ప్రసాద్,పిడిఎఫ్ డి.టీ విజయలక్ష్మి, గుడివాడ టిడిపి అధ్యక్షుడు పంద్రాజు సాంబయ్య, రైతు బజార్ ఈవో ఓగిరాల శ్రీకాంత్, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, గోకవరపు సునీల్, రామిదేని వేణు, షేక్ జానీ, దేవరపల్లి కోటి, దారపురెడ్డి మనీశ్వరరావు, రఫీ, వంగపండు ఆదినారాయణ, గొర్ల శ్రీలక్ష్మి, సిరిపురపూ తులసిరాని, యార్లగడ్డ సుధారాణి, కంచర్ల సుధాకర్, అందుగుల ఏసు పాదం ,ఇమ్మానుయేలు, వసంతవాడ దుర్గారావు, అడుసుమిల్లి శ్రీనివాస్, కోడూరు ప్రభు, సయ్యద్ మున్వర్, షేక్ సర్కార్, అల్లాడ శ్రీనివాస్,జనసేన నాయకులు గుండు వెంకట్రావు, ఇంటరూ గజేంద్ర, కొదమల గంగాధర్ ,షేక్ నాగూర్ భాష,రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వీరయ్య చౌదరి, గుడివాడ అధ్యక్షులు టీవీఎస్ ప్రసాద్, జి నరసింహారావు, జి రామకృష్ణ, ఎస్ జగ్గారావు, బి కృష్ణమోహన్రావు , సిహెచ్ కృష్ణ ప్రసాద్, పలువురు కూటమి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# అభివృద్ధి.. సంక్షేమమే కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనకు ప్రతీక..

**గత పాలకుల వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ.. కూటమి పాలనలో జరిగిన అభివృద్ధిని ఇంటింటికీ తీసుకెళ్తున్న ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**

.నందిగామ: కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడంతో పాటు గత పాలకుల వైఫల్యాలను ప్రజల దృష్టికి తీసుకెళ్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యరు ప్రజల్లోకి విస్తృతంగా వెళ్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం నందిగామ పట్టణం 17వ వార్డులో కూటమి నేతలతో కలిసి డోర్ టు డోర్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వార్డులోని ప్రతి ఇంటిని సందర్శించి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వివరాలతో కూడిన కరపత్రాలను అందజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రజా సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధికి ఇస్తున్న ప్రాధాన్యతను వివరించారు.గత పాలకుల హయాంలో అభివృద్ధి పనులు నిర్లక్ష్యానికి గురయ్యాయని, ప్రజా సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదని పేర్కొంటూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి సమస్యను ప్రాధాన్యతా క్రమంలో గుర్తించి, ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్తున్న తీరును ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రజలకు వివరించారు.నందిగామ నియోజకవర్గ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని, ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులను పూర్తి చేస్తున్నామని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు.కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా డోర్ టు డోర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కూటమి నేతలు తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతో నందిగామ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని వారు పేర్కొన్నారు.

# సి.బెలగల్‌లో ఫేక్ ఫోన్‌పే కలకలం.

**నకిలీ చెల్లింపులతో వ్యాపారులకు టోకరా.. అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి**

సి.బెలగల్, కర్నూలు జిల్లా సి.బెలగల్ మండల కేంద్రంలో ఫేక్ ఫోన్‌పే చెల్లింపుల పేరుతో కొందరు యువకులు వ్యాపారులను మోసం చేస్తున్న ఘటన ఆలస్యంగా వెలుగులోకి రావడంతో మండల వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. డిజిటల్ చెల్లింపులపై విశ్వాసాన్ని దెబ్బతీసేలా జరిగిన ఈ ఘటనతో స్థానిక వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.స్థానికుల కథనం ప్రకారం, కొందరు యువకులు దుకాణాలకు వెళ్లి వివిధ రకాల సరుకులు కొనుగోలు చేసినట్లు నటిస్తున్నారు. అనంతరం నగదు ఇవ్వకుండా, "ఫోన్‌పే ద్వారా డబ్బులు పంపించాం" అంటూ నకిలీ చెల్లింపు స్క్రీన్ లేదా ఫేక్ ఫోన్‌పే యాప్‌ను చూపించి వ్యాపారులను నమ్మిస్తున్నారు. వ్యాపారులు తమ బ్యాంకు ఖాతాలో నిజంగా నగదు జమ అయిందా లేదా అని పరిశీలించేలోపే అక్కడి నుంచి వెళ్లిపోతున్నట్లు సమాచారం.ఈ తరహా ఘటనలు ఒక్కటి కాదు, పలుచోట్ల జరిగినట్లు వ్యాపార వర్గాలు చర్చించుకుంటున్నాయి. దీంతో ఆన్‌లైన్ చెల్లింపులు స్వీకరించే విషయంలో వ్యాపారులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. చాలామంది వ్యాపారులు చెల్లింపు సందేశాన్ని మాత్రమే నమ్మకుండా, తమ బ్యాంకు ఖాతాలో లేదా అధికారిక యాప్‌లో మొత్తం జమ అయినట్లు నిర్ధారించుకున్న తర్వాతే సరుకులు అందజేయాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది.ఈ వ్యవహారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చినప్పటికీ, కొందరు వ్యక్తులు మధ్యవర్తులుగా వ్యవహరించి పరస్పర రాజీ కుదిర్చినట్లు స్థానికంగా ప్రచారం జరుగుతోంది. అయితే ఈ విషయంపై అధికారికంగా ఎలాంటి నిర్ధారణ లేదు.మండల వ్యాప్తంగా ఇలాంటి మోసాలపై వ్యాపారుల్లో ఆందోళన నెలకొంది. డిజిటల్ చెల్లింపుల సమయంలో కేవలం స్క్రీన్‌షాట్‌లు లేదా చెల్లింపు విజయవంతమైందని చూపించే చిత్రాలను నమ్మకుండా, బ్యాంకు ఖాతాలో డబ్బు జమ అయినట్లు స్వయంగా ధృవీకరించిన తర్వాతే సరుకులు ఇవ్వాలని వ్యాపారులు ఒకరినొకరు హెచ్చరిస్తున్నారు.ఈ ఘటనపై బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేస్తే పూర్తి స్థాయిలో విచారణ జరిపి, నకిలీ చెల్లింపులకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉంది. ప్రస్తుతం ఈ ఘటన మండల వ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీసింది.

# రమణయ్యపేట పంచాయితీ కార్యదర్శి, గుమస్తాపై చర్యలు తీసుకోవాలంటూ పిజిఆరఎస్‌లో పిర్యాదు

కాకినాడ, రమణయ్యపేట పంచాయితీ పరిదిలో అనుమతులు లేకుండా అక్రమ కట్టడాలతో పాటు, వ్యాపార సముదాయల స్థానే గృహ సముదాయాలంటూ పన్ను వేసిన పంచాయితీ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలంటూ మాజీ ఎంపిటిసి పితాని రాము సోమవారం కాకినాడ జిల్లా కలెక్టర్‌కు పిజిఆరఎస్‌లో పిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోనే అతి పెద్ద పంచాయితీలలో ఒకటైన రమణయ్యపేట పంచాయితీలో అనేక అక్రమాలు జరిగినా పంచాయితీ కార్యదర్శితో పాటు గుమస్తా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. మండల అభివృద్ధి కార్యాలయం పక్కన బహుళ అంతస్తు భవనం నిర్మించి వ్యాపారాలు చేస్తుంటే ఆ భవంతికి గృహసముదాయానికి సంబందించిన పన్ను వేయడం జరిగిందన్నారు. అంతే కాకుండా రమణయ్యపేట మార్కెట్ పరిదిలో ఎటువంటి సెట్‌బ్యాక్‌లు లేకుండా భవనం నిర్మించినా అధికారులు పట్టించుకోలేదన్నారు. ఏపిఎస్పీ క్వార్టర్స్ ప్రధాన రహదారిపై బార్‌షాపుతో పాటు అనుమతులు లేకుండా అనేక నిర్మాణాలు కొనసాగుతున్నాయన్నారు. దీనిపై కార్యదర్శికి, గుమస్తాకు ఎన్ని సార్లు పిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదన్నారు. దీనివల్ల పంచాయితీ ఆదాయానికి లక్షల రూపాయలు నష్టం వస్తుందన్నారు. ఇప్పటికైనా పంచాయితీలో జరుగుతున్న అక్రమాలపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టి పంచాయితీ అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ఎల్ నినో ప్రభావం - ప్రత్యామ్నాయ పంటల సాగు- శాస్త్రవేత్తల బృందం

ఆత్మకూరు.ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ఆధ్వర్యంలో ప్రస్తుత వర్షాభావ పరిస్థితులపై అవగాహన సదస్సులు ఆత్మకూరు మండలంలోని నలకాల్వ, కరివెన గ్రామాల్లో నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ఏ.డి.ఆర్. డాక్టర్. జయలక్ష్మి మాట్లాడుతూ వాతావరణ మార్పులకు ప్రతిబింబించే విధంగా ప్రస్తుతం ఎల్ నినో ప్రభావం ఉందని, ఈ పరిస్థితులలో రైతులు అధిక నీటి అవసరం ఉన్న పంటలకు బదులుగా మినుము, కొర్ర, సజ్జ, జొన్న వంటి తక్కువ నీటి అవసరం ఉన్న తక్కువ కాలం పంటలను సాగు చేయాలని సూచించారు. ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్. మంజునాథ్ మాట్లాడుతూ నేల తేమను కాపాడుకోవడానికి మల్చింగ్ పద్ధతులు పాటించాలని, అలాగే సమగ్ర సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రొఫెసర్ డాక్టర్. విజయభాస్కర్ బెట్టు పరిస్థితుల్లో పంటకు ఫోలియర్ పోషకాల పిచికారీ ప్రాముఖ్యతను, చీడపీడల నుండి పంటను ఎలా కాపాడుకోవాలో వివరించారు. సైంటిస్ట్ డాక్టర్. ఫరీదా గారు నీటి ఆదా కోసం సాలు మార్చి నీళ్లు పెట్టడం, డ్రిప్ మరియు స్ప్రింక్లర్ పద్ధతులను వినియోగించాలని సూచించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్. జయచంద్ర రెడ్డి ఎల్ నినో ప్రభావం వల్ల నేల సారాన్ని ఎలా కాపాడుకోవాలో వివరించారు. మండల వ్యవసాయ అధికారి హేమలత రైతులందరూ తప్పనిసరిగా పంటల బీమా చేయించుకోవాలని దాని ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. ఆచార్య ఎన్జీరంగా మహానంది కళాశాల విద్యార్థులు ఎల్ నినో ప్రభావం గురించి నల్ల కాలువ గ్రామంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏ.డి.ఆర్. డాక్టర్. జయలక్ష్మి, ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్. మంజునాథ్, ప్రొఫెసర్ డాక్టర్. విజయభాస్కర్, సైంటిస్ట్ డాక్టర్. ఫరీదా, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్. జయచంద్ర రెడ్డి, ఏ.డి.ఏ. హేమలత మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు సతీష్ కుమార్, నాగ ఉమా మహేష్, గ్రామ వ్యవసాయ సహాయకులు పార్వతి బాయ్, అశోక్ కుమార్ మరియు రైతులు పాల్గొన్నారు.

# పాములపాడు మండల కేంద్రంలో ఎక్స్‌ప్రెస్ బస్సులు ఆగేలా చర్యలు తీసుకోవాలి

పాములపాడు: జాతీయ రహదారి 340సి ప్రారంభమైనప్పటి నుంచి పాములపాడు మండల కేంద్రానికి ఎక్స్‌ప్రెస్ బస్సు సర్వీసులు సక్రమంగా రాకపోవడంతో మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నాయకులు రాజశేఖర్, ఎస్సీ ఎస్టీ కమిటీ సభ్యులు నాగరాజు లు తాహసిల్దార్ సుభద్రమ్మకు ఎంపీడీవో చంద్రశేఖర్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మిగనూరు, ఆదోని, కర్నూలు, ఆత్మకూరు డిపోలకు చెందిన అనేక ఎక్స్‌ప్రెస్ సర్వీసులు శ్రీశైలం మార్గంలో ప్రయాణిస్తున్నప్పటికీ, పాములపాడులో అధికారికంగా స్టాప్ ఉన్నప్పటికీ మండల కేంద్రంలోకి రాకుండా నేరుగా జాతీయ రహదారిపైనే వెళ్తున్నాయని మండల కేంద్రానికి రోజు చుట్టుపక్కల నుంచి దాదాపు 15 గ్రామాల నుంచి ప్రజలు వస్తుంటారని మండల కేంద్రం కావడంతో అధికారులు వివిధ ప్రాంతాల నుండి వెళ్లడానికి కూడా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ సమస్యపై పలుమార్లు సంబంధిత డిపో మేనేజర్ కు ఫోన్ ద్వారా ఫిర్యాదులు చేసినప్పటికీ ఎలాంటి పరిష్కారం లభించలేదని తెలిపారు. ముఖ్యంగా ఆత్మకూరు డిపోకు చెందిన ఆత్మకూరు?హైదరాబాద్, ఆత్మకూరు?బెంగళూరు సూపర్ లగ్జరీ సర్వీసులు కూడా పాములపాడులో స్టాప్ ఉన్నప్పటికీ లోపలికి రావడం లేదని పేర్కొన్నారు.హైదరాబాద్ నుంచి వచ్చే ప్రయాణికులు పాములపాడులో దిగాలనుకుంటే డ్రైవర్లు హైవేపైనే దిగాలని చెప్పడం వల్ల మహిళలు, వృద్ధులు, తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా ఈ బస్సులు రాత్రి, తెల్లవారుజామున సమయంలో బస్సులు రావడం వల్ల భద్రతా సమస్యలు కూడా ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

# రోజూ కొన్ని ఉడికించిన వేరుశెనగలు తినండి చాలు..



వేరుశెనగలు మన రోజువారీ ఆహారంలో ఓ భాగం. ఏదో ఓ రకంగా దాన్ని వంటల్లో వాడుతుంటాం. వేరుశెనగ పొడి లేదా చట్నీ లేనిదే అల్పాహారాన్ని ఊహించలేం కూడా. ఇడ్లీలు, దోసెలు వంటి టిఫిన్ ఐటమ్స్ లల్లో ఇవి తప్పనిసరి. అలాగే- అనేక రకాల కూరల వంటకాల్లో వేరుశెనగ పొడిని వాడుతుంటాం. అవి వాడటం వల్ల కూరల టేస్ట్ ఒక్కసారిగా పెరుగుతుంది. పైగా గ్రౌండ్ నట్స్ రుచికి రుచి, హెల్త్ కు హెల్త్ కూడా. వేరుశెనగలను ఉడికించి తినడం రుచితో పాటు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఉడికించిన వేరుశెనగలు అవసరమైన విటమిన్లు, ఖనిజాలకు నిలయం. పోషకాలు సమృద్ధిగా ఉండే ఈ గింజలు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. ఉడికించిన వేరుశెనగలను రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు ఇప్పుడు చూద్దాం. ఉడికించిన వేరుశెనగల్లో ప్రొటీన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్, వివిధ విటమిన్లు, ఖనిజాలు వంటి అవసరమైన పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలు సంపూర్ణ ఆరోగ్యానికి, శ్రేయస్సుకు కీలక పాత్ర పోషిస్తాయి. వేరుశెనగలో మోనోఅన్‌శాచురేటెడ్, పాలీఅన్‌శాచురేటెడ్ కొవ్వులు అధికం. ఈ ఆరోగ్యకరమైన కొవ్వులను మితంగా తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గి, గుండె జబ్బుల ప్రమాదం తగ్గుతుంది. వేరుశెనగల్లో రెస్వెరాట్రాల్ వంటి యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌ను నిరోధించి, ఆక్సీకరణ ఒత్తిడిని, శరీర మంటను తగ్గించడంలో సహాయపడతాయి. వేరుశెనగల్లో క్యాలరీలు అధికంగా ఉన్నప్పటికీ, వాటిలోని ప్రొటీన్, ఫైబర్ ఆకలిని నియంత్రించి, సంతృప్తినిస్తాయి. సమతుల్య ఆహారంలో చేర్చుకోవడం ద్వారా కడుపు నిండిన భావన కలిగి బరువు నియంత్రణకు తోడ్పడతాయి. వేరుశెనగల్లోని పీచుపదార్థం షుగర్ కంటెంట్ ను నెమ్మదింపజేసి, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో తోడ్పడుతుంది. ఇది మధుమేహం ఉన్నవారికి లేదా ప్రమాదంలో ఉన్నవారికి ప్రయోజనకరం. మెదడు ఆరోగ్యానికి అవసరమైన ఫోలేట్, నియాసిన్ వంటి పోషకాలు వేరుశెనగల్లో అధికంగా ఉంటాయి. ఆరోగ్యకరమైన నాడీ వ్యవస్థకూ ఇవి ఎంతగానో మేలు చేస్తాయి. ఉడికించిన వేరుశెనగలు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్నప్పటికీ, క్యాలరీలు అధికంగా ఉంటాయి కాబట్టి మితంగా తీసుకోవడం ముఖ్యం. ఆరోగ్య సమస్యలు ఉన్నవారు వీటిని తమ రోజువారీ ఆహారంలో చేర్చుకునే ముందు వైద్య సలహా తీసుకోవాలి. ఉడికించిన వేరుశెనగలలోని డైటరీ ఫైబర్ క్రమబద్ధమైన ప్రేగు కదలికలను ప్రోత్సహిస్తుంది. దీనికి ప్రీబయోటిక్ లక్షణాలు కూడా ఉంటాయి. మంచి జీర్ణక్రియను కోరుకునే వారికి ఇది ఒక గొప్ప ఎంపిక.

# ప్రతీ రోజు ఇవి రెండు నోట్లో వేసుకోండి- షుగరు, బీపీ పరార్..!!



వంటకాలకు ప్రత్యేకమైన సుగంధాన్ని ఇచ్చే యాలకులు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తాయి. సుగంధ ద్రవ్యాల రాణిగా యాలకులను పిలుస్తారు గొప్ప సువాసన, రుచికి ప్రసిద్ధి చెందిన యాలకులను తీపి వంటకాల్లోనే కాదు అన్ని రకాల వంటకాలకు వాడతారు. సువాసన గల మసాలా దినుసుగా కూడా యాలకులకు పేరుంది. యాలకులకు మూలికా లక్షణాలను, ఔషధ గుణాలను అందిస్తాయి. యాలకుల పొడి షుగరుతో పాటుగా హైబీపీని నియంత్రించే లక్షణాలు కలిగి ఉంటుంది. అజీర్ణ సమస్యల కు పరిష్కారంగా నిపుణులు చెబుతున్నారు. యాలకులలోని ముఖ్యమైన నూనె మెంథాన్ అసిడిటీ, అపానవాయువు వంటి సమస్యలను తగ్గిస్తుంది. ఇది మంచి జీర్ణక్రియను అందిస్తుంది. అలాగే కడుపులో మంటగా ఉండటాన్ని తగ్గిస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు, పొటాషియం, కాల్షియం, మెగ్నీషియం వంటి ముఖ్యమైన ఖనిజాలు ఆరోగ్యకరమైన ప్రయోజనాలను అంది స్తాయి. తాజా శ్వాసకు యాలకుల గింజలు నమలడం మంచిది. నోటి ఆరోగ్యాన్నిపెంచుతుంది. యాలకులలో ఉండే ఫైబర్ మీ జీర్ణవ్యవస్థకు కూడా మేలు చేస్తుంది. ఇది ఆహారం సరిగ్గా జీర్ణం కావడానికి సహాయపడుతుంది. కడుపు సమస్యలను నివారిస్తుంది. మీరు మలబద్ధకంతో బాధపడుతుంటే, యాలకులు తినడం వల్ల మీకు ఉపశమనం లభిస్తుంది. యాలకులలో పొటాషియం లభిస్తుంది. అటువంటి పరిస్థితిలో, యాలకుల నీరు తీసుకోవడం వల్ల మీ రక్తపోటు నియంత్రణలో సహాయపడుతుంది. శరీరంలో చెడు కొలెస్ట్రాల్‌ను పెంచదు. గుండె సంబంధిత అన్ని వ్యాధుల నుండి మిమ్మల్ని సురక్షితంగా ఉంచుతుంది. డిన్నర్ కాస్త హెవీగా చేసినప్పుడు కూడా యాలకులు తినడం చాలా మంచిది. పొట్టలోని కండరాలను ఇవి రిలాక్స్ చేయడంతో పాటు గ్యాస్ ఫామ్ అవ్వకుండా చూస్తాయి. రెగ్యులర్ గా వీటిని తీసుకోవడం వల్ల సరైన విధంగా శరీరానికి పోషకాలు అందుతాయి. ఆరోగ్యాన్ని అందించే గట్ మైక్రోబయోమ్ ని పెంచుతాయి. పొట్టలో ఎలాంటి సమస్య లేకుండా హాయిగా నిద్ర పడుతుంది. రాత్రి పూట యాలకులు తినడం వల్ల స్ట్రెస్ లెవెల్స్ కూడా తగ్గిపోతాయి. ముఖ్యంగా హార్ట్ రేట్ కంట్రోల్ లో ఉంటుంది. బాడీని పూర్తిగా రీసెట్ చేయడంలో తోడ్పడతాయి.

# "కాకరకాయ పచ్చడి" ఇలా చేస్తే ఎవరైనా తినాల్సిందే..!



కాకరకాయ అంటే చాలామందికి ఎక్కువగా ఇష్టం ఉండదు. అలాంటి వారి కోసమే నచ్చేలా చేయాలి అనుకునే వారికి కాకరకాయ పచ్చడి మంచి ఆప్షన్. సరైన పద్ధతిలో చేస్తే ఇది అద్భుతమైన రుచి, మీల్‌కీ రెండింతలు పులుపు-కారం-రుచుల జోడింపు అనిపిస్తుంది. ముఖ్యంగా ఈ నిల్వ పచ్చడి (స్టోర్ పికిల్) నెలల తరబడి పాడవకుండా ఉంటుంది. వేడి అన్నం, పరాటా, దోసె, ఇడ్లితో కూడా మిక్స్ చేస్తే రుచిలో మునిగిపోతారు. కాకరకాయ పచ్చడిలో చేదు తగ్గించే టిప్స్.. కాకరకాయలోని చేదు రుచి తగ్గించే కొన్ని ముఖ్యమైన పద్ధతులు ఉన్నాయి. వీటిని పాటిస్తే మీ పచ్చడి చేదు లేకుండా, సంపూర్ణంగా రుచికరంగా ఉంటుంది. కాకరకాయ ముక్కలపై ఉప్పు రాసి 20-30 నిమిషాలు ఉంచితే, చేదు నీరు బయటకు వస్తుంది. తర్వాత ఆ నీటిని పూర్తిగా పిండి పారేయాలి. ఉప్పు రాసిన తర్వాత గాలికి లేదా సూర్యానికి 30 నిమిషాల-1 గంట వరకు ఆరబెట్టితే, చేదు పూర్తిగా తగ్గి, పచ్చడి ఎక్కువ రోజులు నిల్వ ఉంటుంది. అలానే కాకరకాయ ముక్కలను హై ఫ్లేమ్‌లో వేయిస్తే చేదు రుచి లేకుండా కరకరలాడే టెక్చర్ వస్తుంది. ఈ రుచికరమైన కాకరకాయ పచ్చడి తయారీని విధానం మీకోసం ప్రత్యేకంగా.. ఇలా చేస్తే ఒక్క ముద్ద కూడా అన్నం వదలరు" కాకరకాయ పచ్చడికి కావలసిన పదార్థాలు.. కాకరకాయలు - అర కిలో చింతపండు - 80 గ్రాములు బెల్లం - 1 టీ స్పూన్ మెంతులు -² టీ స్పూన్ ఆవాలు - 1 టేబుల్ స్పూన్ జీలకర్ర - 1 టీ స్పూన్ నువ్వుల నూనె - 2 కప్పులు దంచిన వెల్లుల్లి - 30 రెబ్బలు ఆవాలు - 1 టీ స్పూన్ జీలకర్ర - 1 టీ స్పూన్ ఇంగువ -½ టీ స్పూన్ ఎండు మిరపకాయలు - 3 కరివేపాకు - కొద్దిగా ఉప్పు - అర కప్పు కారం - 1 కప్పు పసుపు - 1 టీ స్పూన్ తయారీ విధానం.. కాకరకాయలను శుభ్రంగా కడిగి నీరు ఆరనివ్వాలి. చివరలు తీసి లావుగా ముక్కలు కోయాలి. తర్వాత ఉప్పు రాసి 20-30 నిమిషాలు ఉంచాలి. చింతపండును నీళ్లలో వేసి స్టవ్‌పై ఉడికించాలి. మెత్తగా అయ్యాక బెల్లం జోడించి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని పూర్తిగా చల్లారనివ్వాలి. తర్వాత మిక్సీలో వేసి సాఫ్ట్ పేస్ట్‌లా గ్రైండ్ చేయాలి. ఇక పాన్‌లో మెంతులు స్వల్పంగా రంగు మారేవరకు వేయించాలి. ఆవాలు, జీలకర్ర వేసి నిమిషం పాటు వేయించాలి. చల్లారిన తర్వాత మిక్సీలో వేసి పొడి చేసుకోవాలి. ఇప్పుడు కడాయిలో నువ్వుల నూనె వేడి చేయాలి. నూనె బాగా వేడి అయితేనే కాకరకాయ వేయాలి. హై ఫ్లేమ్‌లో స్వల్పంగా బ్రౌన్ అయ్యే వరకు వేయించాలి. వేయించిన ముక్కలను పక్కన పెట్టాలి. అదే నూనెలో దంచిన వెల్లుల్లి (10 రెబ్బలు) వేయాలి. ఆవాలు, జీలకర్ర, ఇంగువ, ఎండు మిరపకాయలు, కరివేపాకు వేసి దోరగా వేయాలి. చివరగా చింతపండు గుజ్జు వేసి 2-3 నిమిషాలు వేయించి చల్లారనివ్వాలి. అనంతరం ఒక పెద్ద గిన్నెలో మెంతి పొడి, కారం, ఉప్పు, పసుపు వేసి కలపాలి. వేయించిన కాకరకాయ ముక్కలను అందులో వేసి కలియబెట్టాలి. మిగిలిన వెల్లుల్లి రెబ్బలు వేస్తే రుచి రెండు రెట్లు పెరుగుతుంది. చల్లారిన తాళింపును జోడించి పచ్చడిని బాగా కలపాలి. ఇప్పుడు మీకు పచ్చడి సిద్ధంగా ఉంటుంది. ఎంతకాలం నిల్వ ఉంటుంది? ఈ కాకరకాయ పచ్చడి తయారైన రోజు నుంచే తినవచ్చు, కానీ రెండు రోజుల తర్వాత అసలు రుచి బయటపడుతుంది. గాలి రాని కంటైనర్‌లో ఉంచితే 3-4 నెలలు పాడవకుండా ఉంటుంది. తప్పనిసరిగా నువ్వుల నూనెనే వాడాలి. వేయించేటప్పుడు హై ఫ్లేమ్ వాడితే కాకరకాయ చిరిగిపోదు. చింతపండు గుజ్జు పూర్తిగా చల్లారిన తర్వాతే కలపాలి. పచ్చడిని ఫ్రిజ్‌లో పెడితే 6 నెలలు వరకు నిల్వ ఉంటుంది.

# రెస్టారెంట్ స్టైల్? క్రిస్పీ ఆలూ ఫ్రై.. ఇలా చేస్తే టేస్ట్ నెక్స్ట్ లెవెల్..!



ఆలూను ఫ్రై చేసుకున్నా.. టమాటాతో చేసినా.. కుర్మా చేసినా టేస్టీగానే ఉంటుంది. ఆలూ కర్రీ అన్నంతోపాటు చపాతీల్లోనూ అద్భుతంగా ఉంటుంది. అయితే రెస్టారెంట్ స్టైల్ లో క్రిస్పీగా ఆలూ ఫ్రైను ఎలా తయారు చేసుకోవాలి..? కావాల్సిన పదార్థాలు ఏంటి..? ఆలూ ఫ్రై చేయడానికి గల పదార్థాలు చూస్తే.. బంగాళా దుంపలు మూడు, పచ్చిమిర్చి, అల్లం వెల్లుల్లి పేస్టు తగినంత, కారం టీ స్పూన్, మిరియాల పొడి, గరం మసాలా పొడి, ఉప్పు సరిపడా, నూనె తగినంత, నిమ్మరసం తగినంత, కరివేపాకు తీసుకోవాలి. క్రిస్పీ ఆలూ ఫ్రై ఎలా తయారు చేయాలంటే.. ముందుగా బంగాళ దుంపలను మీడియం సైజులో కట్ చేసుకుని ఓ గిన్నెలోకి తీసుకుని ఉప్పు వేసి ఉడికించుకోవాలి. ఆలూ ముక్కలు మరీ మెత్తగా కాకుండా సగానికిపైగా ఉడికే విధంగా చూసుకోవాలి. వాటిని ఓ బౌల్ లోకి తీసుకోవాలి. అందులోనే కారం, ధనియాల పొడి, మసాలా పొడి, మిరియాల పొడి వేసుకోవాలి. అలాగే రుచికి సరిపడా ఉప్పు, అల్లం పేస్టు యాడ్ చేసుకోవాలి. అందులోనే నిమ్మరసం కొద్దిగా వేసుకుని అరగంటపాటు మేరినేట్ చేసుకోవాలి. ' ఆ మిశ్రమంలోనే కోటింగ్ కోసం కొద్దిగా బియ్యం పిండి, అలాగే కార్న్ ఫ్లోర్ ను కలుపుకోవాలి. అందులోనే రెండు స్పూన్ ల మైదా లేదా శనగ పిండిని వేసుకోవాలి. అలా ఆ మిశ్రమాన్ని కొద్దిసేపు పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు స్టవ్ ఆన్ చేసుకుని గిన్నె పెట్టుకుని దాంటో తగినంత నూనె వేసుకోవాలి. నూనె వేడెక్కిన తర్వాత అందులో మ్యారినేట్ చేసుకున్న ఆలూ ముక్కలను ఒక్కొక్కటిగా వేసి ఫ్రై చేసుకోవాలి. అలా ఫ్రై చేసుకొనేటప్పుడు అందులోనే నాలుగైదు పచ్చిమిర్చి ముక్కలు, కొంచెం కరివేపాకు వేసి ఫ్రై చేయాలి. అంతే వాటిని ఓ బౌల్ లోకి తీసుకుని దానిపై కొంచెం చాట్ మసాలా వేస్తే సరి.. సూపర్ టేస్టీగా ఉండే క్రిస్పీ ఆలూ ఫ్రై రెడీ అయినట్లే..

# ఉసిరికాయ నిల్వ పచ్చడి.. ఇలా చేసి తింటే వింటర్ లో ఇమ్యూనిటీ బూస్ట్!

చలికాలంలో మనకు ఉసిరికాయలు చాలా ఎక్కువ దొరుకుతాయి. ఈ సీజన్లో దొరికే ఉసిరికాయలతో పచ్చడి పెట్టుకుని ఆ పచ్చడిని తింటే ఈ సీజన్లో వచ్చే అనారోగ్య సమస్యల నుంచి బయటపడవచ్చు. అయితే ఉసిరికాయ నిలవ పచ్చడిని ఏ విధంగా పెట్టుకోవాలి. ఎలా పెట్టుకుంటే ఎక్కువ రోజులు నిల్వ ఉంటుంది. రుచికరంగా ఉంటుంది అనేది ప్రస్తుతం తెలుసుకుందాం. ఉసిరికాయ నిలువ పచ్చడి పెట్టుకోవడానికి కావలసిన పదార్థాలు ఉసిరికాయలు- ఒక కేజీ పల్లీ నూనె లేదా ఆవనూనె- 250 మిల్లీగ్రాములు మెంతి, జీలకర్ర, ఆవ పొడి- రెండు టేబుల్ స్పూన్లు కారం- 150 గ్రాములు ఉప్పు- 150 గ్రాములు వెల్లుల్లి రెబ్బలు- 15 ఆవాలు, జీలకర్ర- ఒక స్పూన్ ఉసిరికాయ పచ్చడి తయారీ విధానం ఉసిరికాయ పచ్చడి తయారు చేసుకోవడానికి ముందుగా ఉసిరికాయలను శుభ్రంగా కడుక్కొని తుడిచి ఆరబెట్టుకోవాలి. ఆ తర్వాత స్టవ్ మీద పాన్ పెట్టి అందులో నూనె పోసి ఆ నూనెలో ఉసిరికాయలను వేసి నిదానంగా మగ్గేలా వేపుకోవాలి. వీటిని పక్కన పెట్టుకొని, మరొక పాన్లో రెండు స్పూన్ల మెంతులు, రెండు స్పూన్ల జీలకర్ర, రెండు స్పూన్ల ఆవాలు వేసుకుని వాటిని కూడా చిన్న సెగ మీద వేయించుకోవాలి.ఆ తర్వాత స్టవ్ వెలిగించి బాణలిలో ఉన్న నూనెలో మళ్లీ కొద్దిగా ఆవాలు, జీలకర్ర, కచ్చాపచ్చాగా దంచుకున్న వెల్లుల్లిని వేసి అందులో పొడి చేసుకున్న జీలకర్ర, మెంతులు, ఆవల పొడిని వేసుకుని, అందులోనే పేర్కొన్న కొలతల మేరకు కారాన్ని, ఉప్పును యాడ్ చేయాలి. బాగా కలుపుకోవాలి. ఆపై స్టవ్ ఆఫ్ చేసి ఉసిరికాయ ముక్కలను కూడా అందులో కలుపుకోవాలి. నిమ్మకాయ రసంతో ఉసిరికాయ పచ్చడికి కొత్త రుచి పచ్చడి పులుపు దనం కోసం, నిల్వ ఉండడం కోసం మూడు పెద్ద నిమ్మకాయల రసాన్ని అందులో వేస్తే ఉసిరికాయ పచ్చడి రెడీ అవుతుంది. ఈ పచ్చడి ఫ్రిజ్లో నిల్వ చేసుకుంటే ఎన్ని రోజులైనా రంగు మారకుండా పాడవకుండా ఉంటుంది. ఈ సీజన్లో ఉసిరికాయ పచ్చడి తినడం వల్ల ఇమ్యూనిటీ పెరిగి ఆరోగ్యం మెరుగుపడుతుంది.



# గోంగూర దోసకాయ పచ్చడి ఎప్పుడైనా ట్రై చేశారా..?

సాధారణంగా మనం గోంగూరతో పచ్చడి, మాంసం కూరలు ఎక్కువగా చేస్తుంటాం. కానీ దోసకాయను కలిపి తయారుచేసే ఈ వెరైటీ పచ్చడి మాత్రం చాలా మందికి కొత్తే. పుల్లగా, కాస్త ఘాటుగా, కమ్మగా ఉండే ఈ పచ్చడి పెద్దలకే కాదు పిల్లలకు కూడా బాగా నచ్చుతుంది. ముఖ్యంగా భోజనంలో కాస్త స్పెషల్‌గా ఏదైనా కావాలనిపించినప్పుడు ఇది బెస్ట్ ఆప్షన్. కొన్ని వంటకాలు ఒక్కసారి రుచి చూసిన వెంటనే మన ఇంటి రెగ్యులర్ మెనూలో చోటు సంపాదించుకుంటాయి. అలాంటి ప్రత్యేకత కలిగిన పచ్చడే ఈ గోంగూర దోసకాయ పచ్చడి. వేడి వేడి అన్నంతో కలిపి తింటే నోరూరించే రుచి, చపాతీ, రోటీలతో కలిపితే మరో స్థాయి అనుభూతి ఇస్తుంది. గోంగూర పుల్లదనం, దోసకాయ తాజాదనం కలిసి ఈ పచ్చడికి ప్రత్యేకమైన టేస్ట్‌ను అందిస్తాయి. ఈ నోరూరించే గోంగూర దోసకాయ పచ్చడి తయారీ విధానం మీకోసం ప్రత్యేకంగా.. కావలసిన పదార్థాలు.. గోంగూర ఆకులు - ఒక పెద్ద కప్పు దోసకాయ - ఒకటి (చిన్న సైజు) ఉల్లిపాయ - ఒకటి పచ్చిమిర్చి - ఆరు చింతపండు - కొద్దిగా ఎండుమిర్చి - ఎనిమిది ఉప్పు - రుచికి సరిపడా నూనె - నాలుగు టేబుల్?స్పూన్లు వెల్లుల్లి రెబ్బలు - ఐదు ఆవాలు - అర చెంచా జీలకర్ర - అర చెంచా మెంతులు - అర స్పూన్ ఇంగువ - చిటికెడు తయారీ విధానం.. ఈ ప్రత్యేకమైన గోంగూర దోసకాయ పచ్చడిని తయారుచేయడానికి, ముందుగా ఒక పెద్ద కప్పు గోంగూర ఆకులను కాడల నుండి తుంపి, వాటిని శుభ్రంగా కడిగి పక్కన పెట్టుకోవాలి. తర్వాత చిన్న సైజు దోసకాయకు పీలర్ లేదా చాకుతో తొక్క తీసి చిన్న ముక్కలుగా కోసుకోవాలి. అలాగే, ఉల్లిపాయను సన్నగా తరిగి సిద్ధం చేసుకోవాలి.



## డీఎస్సీ అవకతవకలపై సీబీఐ విచారణ జరిపి లోకేష్ రాజీనామా చేయాలి: వైఎస్ఆర్సీపీ




కందనవోలు కర్నూలురాష్ట్రంలో డీఎస్సీ నియామకాలలో జరిగిన అవకతవకలపై సీబీఐతో విచారణ జరిపించి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని వైఎస్ఆర్సీపీ నాయకులు డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వ పాలనలో అవినీతి, అక్రమాలకు అడ్డూ అదుపు లేకుండా పోయిందని వారు ఆరోపించారు. కర్నూలులోని ఎస్వీ కాంప్లెక్స్‌లో వైఎస్ఆర్సీపీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు డీఎస్సీ నియామకాల పేరుతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అభ్యర్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్నారని విమర్శించారు. స్పోర్ట్స్ కోటా పేరుతో పోస్టులను విక్రయించారని ఆరోపించారు. కేంద్రంలో నీట్ పరీక్ష పేపర్ లీక్ ఘటనను ప్రస్తావిస్తూ, రాష్ట్రంలో డీఎస్సీ నియామకాలలో జరిగిన అవకతవకలపై కూడా సీబీఐ విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, మంత్రి నారా లోకేష్ నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కర్నూలు జిల్లాలో కూటమి అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఎమ్మెల్యే విరూపాక్షిపై అక్రమ కేసులు నమోదు చేసి జైలుకు పంపించారని ఆరోపించారు. డీఎస్సీ అవకతవకలు, అక్రమ అరెస్టులకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సీపీ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. అనంతరం డీఎస్సీ అక్రమాలు, అక్రమ కేసులకు వ్యతిరేకంగా రూపొందించిన "ఏపీ జెన్‌జీ వార్ వాల్" పోస్టర్లను నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి షరీఫ్, వైఎస్ఆర్సీపీ కురువ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామకృష్ణ, మాజీ కార్పొరేటర్ సత్యనారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కమ్మరి పార్వతమ్మ




కందనవోలు కర్నూలు పాణ్యం ఎమ్మెల్యే, నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గౌరు చరిత రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని మాధవినగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్పర్సన్, నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కమ్మరి పార్వతమ్మ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు మరింత సేవ చేసేలా ఆయురారోగ్యాలతో, ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో 37వ వార్డు ఇన్‌చార్జి సుతారు రాఘవేంద్ర, సీనియర్ కార్యకర్త ఇమ్మానియేల్, బూత్ ఇన్‌చార్జిలు మధు, వెంకటేష్, బాలకృష్ణ, అన్వర్‌తో పాటు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజాసేవలో ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి మరిన్ని విజయాలు సాధించాలని, ప్రజల ఆశీస్సులతో దీర్ఘాయుష్షు, ఆయురారోగ్యాలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

## ఉలిందకొండ పోలీసు స్టేషన్ ను తనిఖీ చేసిన కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్

**రోడ్డు ప్రమాదాల నివారణకు సమర్థవంతమైన చర్యలు చేపట్టాలి జిల్లా ఎస్పీ**

**సైబర్ మోసాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయండి .**

కందనవోలు కర్నూలు ఉలిందకొండ పోలీసు స్టేషన్ ను కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ మంగళవారం తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసుల్లో పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తులు, వాటి పురోగతి పై కేసుల ఫైళ్ళను క్షుణ్ణంగా పరిశీలించారు. రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల గురించి ఆరా తీశారు. డ్రంకెన్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ లపై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు చేపట్టాలన్నారు. ప్రాపర్టీ కేసులను చేధించి రికవరీలు చేయాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ చేయాలన్నారు. బాధితులు పోలీసుస్టేషన్ ను ఆశ్రయించినప్పుడు వారి సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. సైబర్ నేరాలపై, మహిళల పై జరిగే నేరాల గురించి, మహిళల రక్షణ చట్టాల పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లా ఎస్పీ తో పాటు కర్నూలు రూరల్ సిఐ చంద్రబాబు నాయుడు, ఉలిందకొండ ఎస్సై నిరంజన్ రెడ్డి ఉన్నారు.

# కర్నూలు నగరాన్ని పచ్చదనంతో సుందర నగరం గా తీర్చిదిద్దండి

**15వ ఫైనాన్స్ కమిషన్ నిధులను సద్వినియోగం చేయండి**

**అన్ని పనులు అక్టోబర్ చివరి నాటికి పూర్తి చేయాలి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి**




కందనవోలు కర్నూలు కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ లో 15వ ఫైనాన్స్ కమిషన్ నిధులు పూర్తిగా సద్వినియోగం చేసుకొని అన్ని పనులు అక్టోబర్ చివరి లోగా పూర్తిచేసి కర్నూలు నగరాన్ని పచ్చదనంతో సుందర నగరంగా చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో జిల్లా కలెక్టర్ 15వ ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్ , నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం , అర్బన్‌ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ ఫండ్ మరియు జనరల్ ఫండ్స్ ద్వారా చేస్తున్న మరియు జరిగిన పనులపై పూర్తిస్థాయి సమీక్ష నిర్వహించి చేయవలసిన పనులపై పలు ఆదేశాలను జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ... పనులు నాణ్యతతో అనుకున్న సమయంలోపల పూర్తి చేయాలని , కర్నూలు నగరాన్ని పచ్చదనంతో సుందరనగరం గా తీర్చిదిద్దాలని ఆదేశించారు. టెండర్ల స్టేజిలో ఉన్న పనులు టెండర్లు పూర్తిచేసుకుని పనులు మొదలయ్యేలాగా చర్యలు తీసుకోవాలని , ఇతర కారణాల చేత ఆగిపోయిన పనులన్నీ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కర్నూలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ నుండి కూడా నిధులను సమీకరించుకొని అభివృద్ధి పనులు చేసే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మున్సిపల్ పరిధిలోని 9 కూడళ్లను ఫౌంటెన్ , హైమాస్ లైటింగ్ పెయింటింగ్ లతో సుందరంగా ఆగుపడే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వాహనాల ద్వారా వ్యాపించే దుమ్ము , ధూళి మరియు కాలుష్య నివారణకు చర్యలు , ప్రహరీలు లేని పార్కులకు వెదురు తో ప్రహరీలు నిర్మించే చర్యలు చేయాలని అన్నారు. అన్ని మార్గాలు గుంతలు లేకుండా ఉండే చర్యలు , నగరం అంతా ఒకే సమయానికి త్రాగునీటి సరఫరా కు చర్యలు తీసుకోవాలన్నారు. సుద్ద వాగు , ఒక్కెర వాగు, హంద్రీ , కేసీ కెనాల్ ల నిరంతర పరిశుభ్రత కు చర్యలు చేపట్టాలన్నారు. నగరంలో నిర్దేశించుకున్న 22 వేల మొక్కలను నాటే కార్యక్రమం , నగరంలోని బ్రిడ్జిలకు ఫెన్సింగ్ వేయించి వ్రేలాడే మొక్కలు ఏర్పాటు చేయడం చేయాలని అన్నారు. ఉల్చాల కూడలి పనులు పూర్తి చేయడం , బుధవారం పేట మరియు రైల్వే స్టేషన్ పరిధిలో పరిశుభ్రత కు చర్యలు తీసుకోవాలి అని ఆదేశించారు. రాజ విహార్ నుండి కలెక్టరేట్ కూడలి వరకు రాత్రి సమయంలో దీపాలు వెలుగుతూ ఉండాలని , నగరం లో ట్రాఫిక్కు కు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజలకు అన్ని ఉద్యానవనాలు ఆహ్లాదకరంగా ప్రశాంత వాతావరణం అనుభూతి కలిగించే విధంగా చర్యలు వేగవంతంగా పూర్తి చేసి హరిత సుందర నగరంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేసు మాట్లాడుతూ...ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వాగ్దానం మేరకు గోరుకల్లు రిజర్వాయర్ నుండి కర్నూలు కు త్రాగునీరు సరఫరా నిమిత్తం 500 కోట్ల రూపాయలు ఖర్చు కాగల ప్రణాళికను సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించడం జరిగినదని , నగరంలో 200 మంది కార్మికులతో మురికి కాలువలలో ఇసుకమేటలు తొలగించే కార్యక్రమం , సుద్ద వాగు కు ప్రొటెక్షన్ వాల్ నిర్మాణానికి చర్యలు చేస్తూ ఉన్నామని మరియు ఇతర అభివృద్ధి పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సమావేశానికి కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ సూపరిండెంట్ ఇంజనీర్ రమణ మూర్తి , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లు మనోహర్ రెడ్డి , గిరిరాజు , డిప్యూటీ ఇంజనీర్లు శ్రీనివాసులు , పవన్ కుమార్ రెడ్డి , కృష్ణ లత , నరేష్ , హేమలత , అసిస్టెంట్ ఇంజనీర్లు ప్రవీణ్ కుమార్ రెడ్డి , జనార్ధన్ , వైష్ణవి , విజయరాజు , హార్టికల్చర్ అధికారి ప్రతాపరెడ్డి మొదలగువారు పాల్గొన్నారు.

# మండలి వెంకట కృష్ణారావు శత జయంతి సందర్భంగా ఘన నివాళి

**తెలుగు భాష, సంస్కృతి, ప్రజా సంక్షేమానికి ఆయన సేవలు చిరస్మరణీయం**

**జిల్లా పర్యాటక శాఖ అధికారి తిరుమల నాయుడు**



కందనవోలు కర్నూలు, స్వాతంత్ర్య సమరయోధుడు, గాంధేయవాది, మాజీ మంత్రి, తెలుగు భాషా?సాంస్కృతిక వికాసానికి విశిష్ట సేవలందించిన దివిసీమ గాంధీ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి సందర్భంగా ఆయన సేవలను ఘనంగా స్మరించుకున్నారు. మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో పర్యాటక శాఖ మరియు సెట్కూరు సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పర్యాటక శాఖ అధికారి తిరుమల నాయుడు, సెట్కూరు సీఈవో వేణుగోపాల్ మండలి వెంకట కృష్ణారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సమాజంలోని వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన ప్రముఖులను శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా పర్యాటక శాఖ అధికారి తిరుమల నాయుడు మాట్లాడుతూ...మండలి వెంకట కృష్ణారావు 1926 ఆగస్టు 4న కృష్ణా జిల్లా కైకలూరు మండలం పల్లెవాడ గ్రామంలో జన్మించారు. విద్యార్థి దశలోనే క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని స్వాతంత్ర్య పోరాటంలో చురుకైన పాత్ర పోషించారు. అనంతరం ప్రజాసేవలోకి అడుగుపెట్టి 1972లో అవనిగడ్డ శాసనసభ నియోజకవర్గం నుంచి ఏకగ్రీవంగా ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. దివిసీమ ప్రాంత ప్రజల అభ్యున్నతి కోసం అంకితభావంతో పనిచేసి "దివిసీమ గాంధీ" గా ప్రజల అభిమానాన్ని పొందారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ప్రిన్సిపాల్ కోట్టే చెన్నయ్య మాట్లాడుతూ...ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేసిన మండలి వెంకట కృష్ణారావు 1955లో బంజరు భూముల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టి సుమారు 15 వేల ఎకరాల భూమిని నిరుపేదలకు పంపిణీ చేశారు. గ్రామీణాభివృద్ధి, సామాజిక న్యాయం, పేదల సంక్షేమం కోసం ఆయన చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోయాయి. 1974లో విద్య, సాంస్కృతిక వ్యవహారాల మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన మండలి వెంకట కృష్ణారావు తెలుగు భాష, సంస్కృతి అభివృద్ధికి విశేష కృషి చేశారు. 1975లో హైదరాబాద్‌లో నిర్వహించిన తొలి ప్రపంచ తెలుగు మహాసభలకు కార్యనిర్వాహక అధ్యక్షునిగా సమర్థవంతంగా నాయకత్వం వహించారు. అదే ఏడాది ఏర్పాటైన అంతర్జాతీయ తెలుగు కేంద్రానికి తొలి అధ్యక్షునిగా సేవలందించి, తెలుగు భాషకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారు. మండలి వెంకట కృష్ణారావు విశిష్ట సేవలను గుర్తించిన ప్రభుత్వం అంతర్జాతీయ తెలుగు కేంద్రానికి "మండలి వెంకట కృష్ణారావు అంతర్జాతీయ తెలుగు కేంద్రం" గా నామకరణం చేసింది. అలాగే దివిసీమలోని పులిగడ్డ?పెనుమూడి వంతెనకు ఆయన పేరు పెట్టి ప్రజాసేవకు శాశ్వత గుర్తింపునిచ్చింది. ప్రజాసేవ, గాంధేయ సిద్ధాంతాలు, తెలుగు భాషాభివృద్ధి, సాంస్కృతిక పరిరక్షణకు మండలి వెంకట కృష్ణారావు అందించిన సేవలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని కార్యక్రమంలో పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ఆచరణలో కొనసాగించడం ద్వారా సమాజాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ జన్మ దిన వేడుకలకు రాయల అఫిషియల్స్ మరియు ప్రొఫెషనల్స్ అసోసియేషన్ అధ్యక్షులు చింతలపల్లి రామకృష్ణ, సెక్రటరీ కోనేటి వెంకటేశ్వర్లు, రిటైర్డ్ పి ఆర్ ఎస్ఈ సుబ్రహ్మణ్యం, రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ ఐ.వెంకటేష్ , వ్యాపారవేత్తలు భాస్కర్ , బాబు, ఆర్జారామకృష్ణ, విజయభాస్కర్, లక్ష్మీనారాయణ, సినీనటి విజయలక్ష్మి, డా.. రంగనాయకులు, డా..సోమశేఖర్, శ్రీకాంత్ శ్రీ అంచ పెద్ద స్వామి, శ్రీనివాసులు కర్నూలు బలిజ సంఘం నాయకులు గాండ్ల లక్ష్మన్న బలిజ సంఘం, సహదేవుడు,చంద్రమోహన్, మండ్లెం రవి కుమార్, ప్రకాష్,చింతల జ్యోతిర్మయి, కామిని వెంకటేశ్వర్లు మొదలగు వారు పాల్గొన్నారు.

## పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి జన్మదినం సందర్భంగా అన్నా క్యాంటీన్‌లో ఉచిత అన్నదానం

కందనవోలు కర్నూలుపాణ్యం ఎమ్మెల్యే, నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గౌరు చరితా రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని కర్నూలు నగరంలోని ఛత్రపతి శివాజీ సర్కిల్ (వై జంక్షన్) వద్ద ఉన్న అన్నా క్యాంటీన్‌లో మంగళవారం ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. యువ నాయకులు గౌరు జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్పర్సన్, నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కమ్మరి పార్వతమ్మ పాల్గొన్నారు. ఆమె స్వయంగా భోజనం వడ్డించి, అన్నదానం కోసం వచ్చిన ప్రజలతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో 37వ వార్డు ఇన్‌చార్జి సుతారు రాఘవేంద్ర, క్లస్టర్ కో-కన్వీనర్ కాసాని మహేష్ గౌడ్, సీనియర్ కార్యకర్త ఇమ్మానియేల్, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో జరిగింది.

## రైతులకు శాశ్వత నీటి భద్రత కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**రాయలసీమ అభివృద్ధి, సాగునీటి ప్రాజెక్టుల పూర్తి ప్రభుత్వ లక్ష్యం**

**రాష్ట్ర మంత్రులు ఎన్ఎండీ ఫరూక్, బీసీ జనార్దన్ రెడ్డి**

**ప్రస్తుత పరిస్థితుల్లో వరి కంటే ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలిజిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



కందనవోలు నంద్యాలరాయలసీమ ప్రాంత సమగ్ర అభివృద్ధితో పాటు సాగునీటి ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేసి రైతులకు శాశ్వత నీటి భద్రత కల్పించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బి.సి. జనార్దన్ రెడ్డి తెలిపారు. మంగళవారం నంద్యాల పట్టణంలోని స్టేట్ గెస్ట్ హౌస్‌లో రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్‌తో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గోరుకల్లు జలాశయానికి గతంలో చేపట్టిన పనులను ప్రస్తుతం మరింత బలోపేతం చేస్తూ రూ.53 కోట్లతో నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచే పనులు చేపట్టినట్లు తెలిపారు. రిజర్వాయర్‌లో లీకేజీల నివారణ కోసం రూ.54 కోట్లతో పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. అలగనూరు రిజర్వాయర్‌కు గతంలో ప్రతిపాదించిన మరమ్మతుల కంటే ప్రస్తుతం విస్తృత స్థాయిలో పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. శ్రీశైలం, గోరుకల్లు, అలగనూరు తదితర సాగునీటి ప్రాజెక్టుల మరమ్మతులు, అభివృద్ధి కోసం రూ.610 కోట్లతో పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. రాయలసీమకు కృష్ణా జలాలను సమర్థవంతంగా అందించేందుకు అవుకు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, హంద్రీ-నీవా, గండికోట, ఎస్ఆర్బీసీ వంటి ప్రాజెక్టులకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. 2024-25 సంవత్సరంలో గండికోటకు 60 టీఎంసీలు, ఎస్ఆర్బీసీకి 7 టీఎంసీల నీటిని అందించామని, 2025-26లో కూడా ఎస్ఆర్బీసీకి 6 టీఎంసీల నీటిని విడుదల చేసి సాగుతో పాటు పరిశ్రమలకు అవసరమైన నీటి సరఫరాను కూడా కొనసాగిస్తున్నామని తెలిపారు. దీంతో పరిశ్రమలు, సిమెంట్ కర్మాగారాల అభివృద్ధికి ఊతం లభిస్తుందని పేర్కొన్నారు. రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులపై గత రెండేళ్లలో రూ.12,484 కోట్లు ఖర్చు చేశామని, 2026-27 బడ్జెట్‌లో మరో రూ.10,014 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. రాబోయే మూడేళ్లలో రూ.35,313 కోట్లతో 36 ప్రాధాన్యత ప్రాజెక్టులను పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని, వాటిలో 14 ప్రాజెక్టులు రాయలసీమకు చెందినవేనని వివరించారు. రాయలసీమ హార్టికల్చర్ కోసం లక్ష కోట్ల రూపాయలతో ప్రాజెక్టు తయారవుతోందన్నారు. తుంగభద్ర గేట్లను 5 రోజుల్లో బిగించి 30 టిఎంసిల నీటిని కాపాడడం జరిగిందని మంత్రి వివరించారు. జిల్లాలో డ్రోన్ హబ్, గోరుకల్లు దగ్గర ఇండస్ట్రియల్ హబ్... అనేకమైన పరిశ్రమలు వస్తున్నాయని, బనగానపల్లె నియోజకవర్గంలో అల్ట్రాటెక్ సెకండ్ యూనిట్ ను దాదాపుగా 4,000 కోట్లతో కొలిమిగుండ్లలో ఏర్పాటు చేస్తున్నామని, రామ్కో విస్తరణ కూడా చేపట్టడం జరుగుతోందని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, శ్రీశైలం జలాశయం పూర్తి సామర్థ్యం 885 అడుగులు (215 టీఎంసీలు) కాగా, ప్రస్తుతం ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల కారణంగా 860 అడుగుల (105 టీఎంసీలు) వరకు నీటి నిల్వ ఉన్నట్లు తెలిపారు. జిల్లాలో ఏడాది పొడవునా గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు తాగునీటి సరఫరా నిరంతరాయంగా కొనసాగించేందుకు సుమారు 9 టీఎంసీల నీరు అవసరమవుతుందని, రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లను నింపి తాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ తెలిపారు. ఖరీఫ్ సీజన్‌లో ప్రస్తుతం వరి సాగుకు అవసరమైనంత సాగునీరు అందుబాటులో లేకపోవడం, వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో రైతులు నష్టపోకుండా మినుము, కంది, పెసర, జొన్న, కొర్రలు, ఆముదం వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని కలెక్టర్ సూచించారు. రైతులందరూ తప్పనిసరిగా పంటల బీమా నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో ఏ గ్రామానికీ తాగునీటి ఎద్దడి తలెత్తకుండా, ఏ రైతుకూ ఇబ్బందులు కలగకుండా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పరిస్థితులను నిరంతరం సమీక్షిస్తూ అవసరమైన అన్ని ముందస్తు చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ తెలిపారు.

## నేమకల్ లో దళిత మహిళ పరామర్శ..

**బాధిత కుటుంబానికి టీడీపీ నేతల భరోసా..**

కందనవోలు న్యూస్:కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గం చిప్పగిరి మండలం నెమకల్లు గ్రామంలో దళిత మహిళపై జరిగిన దాడి ఘటనను ఖండిస్తూ మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి, కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ తదితరులు మంగళవారం బాధితురాలిని పరామర్శించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ దళిత మహిళపై దాడి అమానుషమని ఖండించారు. రాజకీయ కక్షలతో మహిళలు, దళితులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలపై దాడులు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు.

## ఎమ్మెల్యే అక్రమ అరెస్టును ఖనీడిచిన మండల కన్వీనర్ మల్లికార్జున




కందనవోలు న్యూస్: ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరూపాక్షిని అర్ధరాత్రి అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని, ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆలూరు మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ మల్లికార్జున తెలిపారు. రాజకీయ కక్షసాధింపు ధోరణితో ఎమ్మెల్యేపై తప్పుడు కేసులు నమోదు చేసి అరెస్టు చేయడం దుర్మార్గమని ఆయన ఆరోపించారు. ఎలాంటి సముచిత కారణం లేకుండా ఎమ్మెల్యే నివాసంలోకి వెళ్లి తలుపులు బద్దలు కొట్టి అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి మచ్చ తెచ్చే చర్య అని పేర్కొన్నారు. ఎమ్మెల్యే విరూపాక్షితో పాటు అరెస్టు చేసిన వైఎస్సార్సీపీ నాయకులును వెంటనే బేషరతుగా విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్యే అరెస్టు ప్రజాస్వామ్య విరుద్ధం.. ప్రధాన కార్యదర్శి బోయ నాగప్ప..



కందనవోలు న్యూస్: ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరూపాక్షిని అర్ధరాత్రి అక్రమంగా అరెస్టు చేయడాన్ని వైఎస్సార్సీపీ ఆలూరు మండల ప్రధాన కార్యదర్శి బోయ నాగప్ప తీవ్రంగా ఖండించారు. రాజకీయ కక్షసాధింపుతో తప్పుడు కేసులు నమోదు చేసి ఎమ్మెల్యేను అరెస్టు చేయడం దురదృష్టకరమని ఆయన విమర్శించారు .ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని, ఎమ్మెల్యే విరూపాక్షితో పాటు ఈ కేసులో అరెస్టు చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలను వెంటనే బేషరతుగా విడుదల చేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా నాయకులు అనిల్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ రంగన్న పాల్గొన్నారు

## పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించిన అధికారులు



తుగ్గలి కందనవోలు న్యూస్: గ్రామాల యొక్క పరిశుభ్రత పట్ల ప్రజలకు తుగ్గలి ఎంపీడీవో విశ్వమోహన్ డిప్యూటీ ఎంపీడీవో శ్రీహరిలు మంగళవారం రోజున అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఇంటిలోనూ ఆ కుటుంబ సభ్యులందరూ రోజూ ఇంట్లో తయారయ్యే తడి చెత్తను ప్లాస్టిక్ డబ్బాలలో వేసి వీధిలోకి వచ్చు గ్రీన్ అంబాసిడర్ కు అందజేయాలని ఎంపీడీవో కే.విశ్వమోహన్ తెలియజేశారు. అదేవిధంగా పొడి చెత్త అనగా ప్లాస్టిక్ కవర్లు,అట్టలు,పేపర్లు, సీసాలు ఇతరత్రా అన్నింటిని ఒక బ్యాగులో నిలువ ఉంచాలని,గ్రామానికి వచ్చే ప్రభుత్వ స్వచ్ఛరథానికి అందజేయాలన్నారు. స్వచ్ఛరథము వారు పొడి చెత్తను తూకం వేసి వాటి విలువకు సమానమైన,ఇంటికి కావాల్సిన చిన్నపాటి సరుకులు, నూనెలు,సబ్బులు,విద్యార్థులకు నోటుబుక్కులు ,పెన్నులు,పెన్సిళ్లు అందజేస్తారని తెలిపారు. మంగళవారం రోజున ముక్కెళ్ల, మారెళ్ల గ్రామాలలో అవగాహన కల్పించి ప్రజలలో బిన్-బ్యాగ్ పద్ధతి గురించి ప్రచారం నిర్వహించారు. అదేవిధంగా చెత్త నుండి సంపద కేంద్రాలను తనిఖీ చేసి వాటిని సక్రమ మార్గంలో నిర్వహించి వెంటనే వర్మీ కంపోస్టు ఉత్పత్తి చేయుటకు తగు చర్యలు చేపట్టాలని పంచాయతీ డెవలప్మెంట్ అధికారులకు సూచించారు. అనంతరం గ్రామ సచివాలయాలను సందర్శించి క్రమం తప్పకుండా నిర్ణీత వేళలలో సిబ్బంది హాజరు కావాలని ,ప్రజలకు అందజేయు సేవల విషయంలో ఎక్కడా ఆలస్యం కాకూడదని సచివాలయ సిబ్బందికి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ డెవలప్మెంట్ అధికారులు రాజు నాయక్,కార్తీక్ రంగనాథ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల అభిరుద్యే తెలుగుదేశం పార్టీ లక్ష్యం

**చెన్నంపల్లి గ్రామంలో ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమం**



తుగ్గలి కందనవోలు న్యూస్: రాష్ట్రంలోని ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ కృషి చేస్తుందని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బత్తిన వెంకటరాముడు,రాష్ట్ర గిరిజన సలహా మండలి సభ్యులు వెంకటపతి లు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వ, పత్తికొండ శాసనసభ్యులు కేఈ శ్యాంబాబు ఆదేశాల మేరకు మండల పరిధిలోని గల చెన్నంపల్లి గ్రామంలో మంగళవారం రోజున ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని సోమవారం రోజున తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ ప్రజాప్రతినిధులు,నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంలో కూటమి ప్రభుత్వం సాధించిన అభివృద్ధి, సంక్షేమ విజయాలను వారు ప్రజలకు క్షుణ్ణంగా వివరించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు, తల్లికి వందనం,స్త్రీ శక్తి,దీపం పథకం, అన్నదాత సుఖీభవ,అన్న క్యాంటీన్ల ప్రారంభం,పేదలకు 5 లక్షల ఇల్లు, ఎన్టీఆర్ వైద్య సేవలు, మత్స్యకారులకు సంక్షేమ నిధి వంటి వివిధ పథకాలను వారు ఇంటింటికి వెళ్లి ప్రజలకు కరపత్రాలు అందజేసి వివరించారు. అదేవిధంగా సంక్షేమ పథకాలతో పాటుగా కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనలో సాగునీటి ప్రాజెక్టులకు,గ్రామీణ రహదారులకు, రైతులకు సబ్సిడీపై వ్యవసాయ యంత్రాలకు,రైతులకు రాజముద్ర తో కూడిన పాసుపుస్తకాలు,ఉచిత ఇసుక వంటి పథకాలను ప్రారంభించి అన్ని ప్రాంతాల సమాన అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని వారు తెలియజేశారు. కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనలో మెగా డీఎస్సీ ద్వారా టీచర్ పోస్టులు,రాష్ట్రంలో పోలీసుల ఉద్యోగాలను భర్తీ చేసిందని వారు తెలియజేశారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వ సమన్వయంతో ఎన్నో కంపెనీలు రాష్ట్రానికి వచ్చి ఉపాధి అవకాశాన్ని కల్పిస్తున్నాయని వారు తెలియజేశారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాజముద్రతో ముద్రించిన రైతుల పట్టాదారు పాసు పుస్తకాలను నాయకులు రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు,ఉపాధ్యక్షుడు వెంకట రాముడు చౌదరి,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మాభాష,మాజీ ఎంపీపీ కొమ్ము వెంకటేష్,రాజేంద్ర గౌడ్, మధుబాబు,సంఘాల కృష్ణ,లక్ష్మి నారాయణ,అక్బర్ బాషా,రామయ్య, రాము,నాగార్జున తదితర మండల టిడిపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న టియూస్ యూటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం...




కందనవోలు న్యూస్: తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మంగళ వారం నాడు ఇటిక్యాల మండలంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా అధ్యక్షులు డి రమేష్ మాట్లాడుతూ 1)317 ఊ ద్వారా నష్టపోయిన ఉపాధ్యాయులను సత్వరమే వారి సొంత జిల్లాలకు పంపించాలి2)అఖూ అనేది పెనుభూతం ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా రద్దు చేయాలి 3) పెండింగ్ లో ఉన్న ఆం బిల్లులను వెంటనే విడుదల చేయాలి 4) ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్నటువంటి ఖఖీఅ ని వెంటనే ప్రకటించాలి 5)ఐఉఃఎ డజఖీూ లో పనిచేయుచున్న సుప్రీంకోర్టు గైడ్ లెన్స్ ఆధారం చేసుకుని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఇటిక్యాల మండలంలో జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు ఆ. రమేష్ మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. గోపాల్ సార్ ఉపాధ్యాయ సమస్యల మీద మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాజశేఖర్ , తిమ్మప్ప మరియు మండల అధ్యక్షులు రాంబాబు పాల్గొనడం జరిగింది. జూఖఅ విడతల వారి బిఉద్యమ కార్యాచరణబి జూఖఅ ఆధ్వర్యంలో విడతల వారి ఉద్యమ కార్య చరణ ప్రకటించడం జరిగింది 1)ఈనెల 7వ తారీకు పాఠశాల లోపల ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలతోనా నిరసన తెలపాలి 2) మండల స్థాయిలో మండల రెవెన్యూ అధికారికి మెమోరాండం సమర్పించడం 3.జిల్లా స్థాయిలో 19వ తేదీన జిల్లా స్థాయిలో ధర్నా కార్యక్రమం మరియు జిల్లా కలెక్టర్ గారికి మెమోరండం సమర్పణ4) రాష్ట్రస్థాయి రాష్ట్రస్థాయి మహాధర్నా ఈనెల 29వ తేదీన జరుగుతుంది కాబట్టి ఇట్టి కార్యక్రమాలకి ఉపాధ్యాయులందరూ దశల వారి పోరాటంలో భాగస్వామ్యం కావాలని యు.ఎస్.పి.సి స్టీరింగ్ కమిటీ జిల్లా నాయకులు పిలుపునిచ్చారు.

# మండలి వెంకటకృష్ణారావు ఆశయాలు సేవాస్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి

## జిల్లా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్



కందనవోలు అనంతపురం మండలి వెంకటకృష్ణారావు ఆశయాలు, సేవాస్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, మండలి వెంకటకృష్ణా రావు శత జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ మాట్లాడుతూ....మండలి వెంకటకృష్ణ రావు 1926 ఆగస్టు 4న కృష్ణాజిల్లా పల్లెవాడ గ్రామంలో జన్మించారన్నారు. చిన్ననాటి నుంచే గాంధీజీ సిద్ధాంతాలను ఆదర్శంగా తీసుకొని దేశభక్తి నిజాయితీ సేవాభావంతో ప్రజా జీవితంలో అడుగుపెట్టారు. స్వాతంత్రోద్యమంలో పాల్గొని అనంతరం ప్రజాసేవనే తన జీవిత లక్ష్యంగా మార్చుకున్నారు. 1957లో లోక్ సభ సభ్యుడిగా 1972లో అవనిగడ్డ నియోజకవర్గం నుండి ఏకగ్రీవంగా శాసనసభ్యుడిగా ఎన్నికై ప్రజల విశ్వాసాన్ని పొందారు. రాష్ట్ర మంత్రిగా, విద్య సాంస్కృతిక సాంఘిక సంక్షేమ, మత్స్య శాఖ వంటి కీలక శాఖలను సమర్థవంతంగా నిర్వహించి ప్రజల సంక్షేమానికి విశేష సేవలు అందించారు. దివిసీమ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమైనవి వేలాది ఎకరాల బంజరు భూములను పేదలకు పంపిణీ చేయడం రైతులు మత్స్యకారులు వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి అనేక కార్యక్రమాలను అమలు చేయడం ఆయన ప్రజాహిత దృక్పథానికి నిదర్శనమన్నారు. తెలుగు భాషా సంస్కృతులు అభివృద్ధికి ఆయన చేసిన కృషి విశేషమైనది 1975లో హైదరాబాదులో జరిగిన ప్రథమ ప్రపంచ తెలుగు మహాసభలను విజయవంతంగా నిర్వహించి ప్రపంచ తెలుగు ప్రజలను ఒకే వేదిక పైకి తీసుకువచ్చారు. అంతర్జాతీయ తెలుగు కేంద్రానికి తొలి అధ్యక్షుడిగా సేవలందించి తెలుగు భాషకు ప్రపంచవ్యాప్త గుర్తింపు తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారు. విద్యాశాఖ మంత్రిగా విద్యాసంస్కరణలు చేపట్టి ఉపాధ్యాయ దినోత్సవాన్ని గురుపూజోత్సవముగా నిర్వహించే సంప్రదాయాన్ని ప్రారంభించారు. బాలల ప్రతిభను వెలికితీయడానికి ఆంధ్రప్రదేశ్ బాలల అకాడమీ స్థాపనకు కూడా కృషి చేశారు. మండలి వెంకటకృష్ణా రావు వ్యక్తిత్వం ఎంతో ఆదర్శప్రాయమైనది నిరాడంబర జీవితం నిజాయితీ మానవతా దృక్పథం గాంధేయ విలువల పట్ల అచంచల విశ్వాసం ఆయన జీవితాన్ని మహోన్నతంగా నిలిపాయి. బాధలో ఉన్న వారిని మనమే ముందుగా వెళ్లి ఓదార్చలి అనే ఆయన సందేశం నేటికీ మనందరికీ మార్గదర్శకంఆయన శత జయంతి సందర్భంగా ఆయన ఆశయాలను సేవాస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని సమాజాభివృద్ధికి ప్రతి ఒక్కరం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మలోల, జిల్లా టూరిజం అధికారి రమణారెడ్డి, ల్యాండ్ అండ్ సర్వే ఏడి కనక ప్రసాద్ రావు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ కొల్లాపూరమ్మ శ్రీ బంగారమ్మల కుంభోత్సవం..





కందనవోలు న్యూస్:హ్వాళగుంద మండలం పెద్దహ్యాట గ్రామంలో శ్రీ కొల్లాపూరమ్మ, శ్రీ బంగారమ్మల కుంభోత్సవం మంగళవారం భక్తిశ్రద్ధల నడుమ వైభవంగా నిర్వహించారు. ఉదయం అమ్మవార్లకు గంగిపూజ నిర్వహించిన అనంతరం ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, మహామంగళ నైవేద్యాలు సమర్పించారు. అనంతరం భక్తులు కుంభాలను బీరప్ప డోళ్ల నాదాల మధ్య ఊరేగింపుగా ఆలయాలకు తీసుకెళ్లి భక్తి పారవశ్యంతో పూజలు నిర్వహించారు. గ్రామస్థులు సంప్రదాయ పిండివంటలను సిద్ధం చేసి అమ్మవార్లకు నైవేద్యంగా సమర్పించి హారతులు ఇచ్చారు. సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు బాగా పండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో ఉండాలని అమ్మవార్లను వేడుకున్నారు. ఈ వేడుకల్లో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొని ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు..

## సంగాలలో బాధిత శేఖర్ యాదవ్ కుటుంబాని.. టీడీపీ యాదవ నేతల పరామర్శ..



కందనవోలు న్యూస్:ఆలూరు నియోజకవర్గం చిప్పగిరి మండలం సంగాల గ్రామంలో దాడిలో గాయపడిన శేఖర్ యాదవ్ కుటుంబాన్ని టీడీపీ ఇన్చార్జ్ వైకుంఠం జ్యోతి ఆధ్వర్యంలో టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు బాలాజీ యాదవ్, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, కేడీసీఎంఎస్ చైర్మన్ నాగేశ్వర్ యాదవ్, మాజీ ఎమ్మెల్సీ తిప్పయ్యస్వామి పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దాడి ఘటనను ఖండిస్తూ బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. సంగాలలో జరిగిన ఘటనను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, యాదవ సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 6న సామాజిక న్యాయం - ప్రజాస్వామ్య, రాజ్యాంగ హక్కుల పరిరక్షణపై రాష్ట్రస్థాయి రౌండ్ టేబుల్ సమావేశం

కందనవోలు కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ, కర్నూలు ఆధ్వర్యంలో ఈ నెల ఆగస్టు 6, 2026 (గురువారం) ఉదయం 10:30 గంటలకు కళా వెంకట్రావు భవనం, కర్నూలులో "సామాజిక న్యాయం ? ప్రజాస్వామ్య, రాజ్యాంగ హక్కుల పరిరక్షణ" అంశంపై రాష్ట్రస్థాయి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అడ్వ. క్రాంతి నాయుడు బోయ తెలిపారు. ఈ సమావేశానికి ఆల్ ఇండియా దళిత్ సేన జాతీయ అధ్యక్షులు, మాజీ ఐఐఎస్ అధికారి, ప్రముఖ అంబేద్కర్వాది జె.బి. రాజు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వివిధ విభాగాల రాష్ట్ర చైర్మన్లు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, వివిధ సామాజిక వర్గాల రాష్ట్ర నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, మేధావులు, న్యాయవాదులు, విద్యావేత్తలు, యువజన నాయకులు పాల్గొని సామాజిక న్యాయం, రాజ్యాంగ విలువల పరిరక్షణ, వెనుకబడిన వర్గాల హక్కుల సాధనపై చర్చించనున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల ప్రతినిధులు, ప్రజాసంఘాల నాయకులు, మేధావులు, విద్యార్థులు, యువత, ప్రజాస్వామ్య పరిరక్షణకు కట్టుబడి ఉన్న ప్రతి ఒక్కరూ ఈ సమావేశానికి విచ్చేసి విజయవంతం చేయాలని అడ్వకేట్ క్రాంతి నాయుడు బోయ కోరారు.




EDITOR , PUBLISHER, & OWNER : K.SRINIVASULU, PRINTED UTTEJITHA PRINTERS, 46 801/U2, BUDHAWARAPETA, KURNOOL- 518 002. A.P.
PUBLISHED FROM H.NO. 91/4-31-3-1B BALAJI NAGAR, KURNOOL. E-MAIL : VOICEKANDANAVOLU@GMAIL.COM, 518006, A.P. REG : APTEL/RNI/2019/77460